# ఐక్య ఉపాధ్యాయ

UTF

సంపుటి 3 ★ సంచిక 7 జులై 1977



## వాయింపు

ముందుచూస్తే గోయి
వెనుకజూస్తే నూయి
ఎడాపెడా మద్దెలోయి !

— 'చలో' అంటాడాయన
'తహసో' అంటాడీయన
'ఖబడ్దార్' అంటాడస లాయ
ఎలా చచ్చేది నాయనా ?
నారాయణ.... నారాయణా !

రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార ప
*The Largest Circulated Telugu Educational Monthly*

## సంపాదకునికి లేఖలు

### 4 నెలలుగా జీతాలులేని ఏజన్సీ టీచర్లు

తూర్పు గోదావరిజిల్లా, అడ్డతీగల బ్లాకుకుచెందిన ఏజన్సీ ప్రాంతంలోని ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నాలుగు మాసాలనుండి జీతాలు అందటంలేదు. ఇతర మేనేజిమెంట్లలో ప్రతినెలా ఒకటో తేదీన జీతాలందుతుండగా ఏజన్సీ టీచర్లకు అందకపోవటం దారుణం. పెరిగే ధరలమధ్య కుటుంబాలు ఎలా గడవాలో అర్థం కాకుండా ఉంది. కాన ఈ దయనీయస్థితి సత్వరం తొలగించేందుకు అధికారులు పూనుకోవాలని కోరుతున్నాను.

— కె. ప్రసాదబాబు, పిడతమామిడి.

### ప్రభుత్వ సర్వీసు - ప్రవేశార్హత

మనం ప్రజాస్వామ్యపాలనలో ఉన్నామనుకుంటున్నాం. ఈ స్థితిలో నిర్దేశింపబడే నియమాలు వాస్తవిక దృక్పథంతో కూడి ఉండాలి. కాని ప్రభుత్వ సర్వీసులో ప్రవేశించటానికి ప్రస్తుతం రెండు షరతులున్నాయి.

1. సాధారణవిద్య (పదవతరగతి) ముగించి ఉండాలి.
2. వయోపరిమితి 18 సంవత్సరాలు నిండిఉండాలి.

వాస్తవిక దృష్టితో పరిశీలిస్తే, చాలామంది విద్యార్థులు 16 సంవత్సరాలకే సాధారణ విద్యను పూర్తిచేస్తున్నారు. పైచదువు కొనసాగించే అవకాశాలులేక ఉద్యోగ ప్రయత్నం చేద్దామంటే వారికి వయోపరిమితి (2వ షరతు) అడ్డుగానున్నది. ఈమధ్యకాలం 2 సంవత్సరములు ఆ బాపతువారు ఏమి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ? కాన పైవయోనిబంధనను వాస్తవానికనుగుణంగా మార్చాలని కోరుతున్నాను.

— తాడినేని పుల్లారావు, అధ్యక్షులు, యు టి. యఫ్. శాఖ, హైదరాబాద్.

### జి ఓ.లు స్వార్థపరుల స్వలాభానికా ? ఉపాధ్యాయుల వినియోగానికా?

గత సంవత్సరం అత్యవసర పరిస్థితిలో జి ఓ 429 ప్రకారం చాలామంది ఉపాధ్యాయులకు బదిలీలు జరిగినవి ఆతరువాత విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు చేయరాదని, ఒకేచోట కనీసం 3 సంవత్సరములు కదల్చకుండా ఉంచాలని వివరణలుకూడా ఇచ్చినారు.

కాని నన్ను విద్యాసంవత్సరం మధ్యలో రాజకీయ స్వార్థపరుల ఒత్తిడితో గద్వాలతాలూకా, అయిజ, జడ్.పి.హైస్కూలు నుండి కొడంగల్ తాలూకా మద్దూరు జడ్.పి. హైస్కూలుకు బదిలీ చేయటం జరిగింది అక్కడినుండి మళ్ళీ 6 నెలలు దాటకుండానే [illegible] సంవత్సరమునుండి ఉన్న పోస్టుతోసహా కొల్లాపూర్ జడ్.పి. [illegible] బదిలీ చేశారు.

[illegible] సాయంతోనూ, రాజకీయ నాయకుల అండతోనూ బదిలీలు రద్దు చేయించుకొని ఉన్నచోటనే ఉండటం జరిగింది. మరి యీ జి ఓ.లు ఏమైనట్టు ? అవి ఏఅండా లేనివారిపై ప్రయోగించటానికేనా ? కాన జరిగిన అన్యాయం సరిదిద్దాలని కోరుతున్నాను.

— జి. అంజయ్య, కార్యదర్శి, యు.టి.యఫ్.శాఖ, కొల్లాపూర్.

### నర్సరీ ఆయాల నికృష్ట జీతాలు

నర్సరీ పాఠశాలలలోను, బాల్వాడీ పాఠశాలల్లోను పని చేస్తున్న ఆయాల జీతాలు నికృష్టంగా ఉన్నాయి. వారికి కేవలం నెలకు రు. 25/- మాత్రం ఇస్తున్నారు వారు ఫుల్ టైమ్ వర్కర్లయినా వారి జీతాల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించక పోవటం శోచనీయం. వారు రోజుకూలికి వెళ్ళినా 4 రూపాయలు సంపాదించుకోగలరు. అట్టిఅవకాశం వదులుకొని ప్రభుత్వ నౌకరీని అంటిపెట్టుకొని ఉన్నందుకు ఫలితమిదేనా ? వారి జీవితం ఎలా గడవాలి ? కుటుంబాలు ఎలా పోషింపబడాలి. కాన వారి జీతం కనీసం రు 120/- లుగా పెంపుదలచేస్తూ వెంటనే ఉత్తర్వు లివ్వ గోరుతున్నాను.

— యి. సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి
యు. టి. యఫ్. రాజోలుసమితిశాఖ.

### కొరకరాని కొయ్యలుగా ఉన్న హిందీ పాఠ్యపుస్తకాలు

ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలల్లో ద్వితీయభాషగా బోధింపబడుతున్న హిందీ పాఠ్యపుస్తకాలు విద్యార్థులస్థాయికిమించి కొరకరాని కొయ్యలుగా ఉన్నవి. ఇంటిగ్రేటెడ్ సిలబస్‌ప్రవేశపెట్టినప్పటి నుండి నేటివరకు వాటిని మార్చలేదు. అనేక సభలద్వారా, అభిప్రాయ సేకరణద్వారా, బోధకుల అనుభవాలద్వారా ప్రభుత్వానికి పుస్తకాల సంగతి తెలియపర్చటం జరిగింది. కాని విద్యాశాఖ వాటి విషయం ఇప్పటికీ పట్టించుకొనలేదు. కాన యిప్పటికైనా స్థాయి కనుగుణంగా హిందీపుస్తకాలు వ్రాయించి పాఠశాలల్లో ప్రవేశపెట్టి హిందీ విద్యార్థుల భయం పోగొట్టాలని కోరుతున్నాను.

— కె. పట్టాభి రామిరెడ్డి, బిక్కవోలు.

### ఇదేనా న్యాయం

ఎన్.జి.ఓ లకు ఆదాయ పరిమితి 6 వేలకు పెంచారు. ఉపాధ్యాయులకుకూడా వస్తుంది. వస్తుంది అని చాతకాల్లా ఎదురు చూశాం. తీరా వచ్చినతరువాతచూస్తే అందులో షెడ్యూల్ తెగల వారికి మాత్రమే 6 వేలకు పెంచినట్లుంది. మరి మిగిలిన కులాలకుచెందిన ఆర్థికంగా వెనుకబడినవారికిమాత్రం అది వర్తించనట్లు లేదు ఇది చాలా అన్యాయం. కాన ఆ జి.ఓ. అందరికీ వర్తించునట్లు ప్రభుత్వం సవరించాలనీ, యు టి.యఫ్. దానికి కృషి చేయాలనీ కోరుతున్నాను

— కందాల నరసింహమూర్తి, శానపల్లిలంక.

IUVOIA127

IKYA UPADHYAYA

Life Subscription 116–00
Yearly „ 10–00
Single Copy 1–00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం:
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 3 జూలై 1977 సంచిక 7

## సంపాదకీయం

# 'నేటివిటీ' పరదా

'బిడ్డ జచ్చినా పురిటికంపు వదలనట్టు' అత్యవసర పరిస్థితి తొలగినా 'నేటివిటీ' పీడ మాత్రం టీచర్లను వదలలేదు. ముందు బదిలీల నిలుపుదల ... ఆతర్వాత బేన్ ... ఇంతహంగామా తర్వాత 'రాజా వెడలె రవి తేజము లలరగ' అంటూ జి.ఓ.యం.యస్. నెం. 572 విడుదల. తీరా చూస్తే ఎప్పటి కాలిట్టక్టే! ఎప్పటి నేటివిటీ నిషేధమే!

ప్రభుత్వం ప్రతిష్టకు ప్రాకులాడుతున్నదో ... లేక టీచర్లను వేధిస్తేగాని లాభంలేదనుకొన్నదోగాని నేటివిటీసూత్రాన్ని ఇంకా పట్టుకు వ్రేలాడుతూనేవుంది. ఉపాధ్యాయులు స్వంత తాలూకాలకు, స్వగ్రామాలకు రాగూడదట! ఆ ప్రక్క ప్రక్కనే వరదా చాటునే ఉండాలట! ఆ ఘోషా కాస్తా తొలగిస్తే కొంపలు మునిగిపోతాయట! తనకు తోచనైనా తోచాలి ... ఒకరు చెప్పేనైనా వినాలి ... లేక అనుభవంతోనైనా గ్రహించాలి. ఇదేమీ లేకుండా 'తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళ'న్నట్టు ప్రభుత్వ విధానాలు నిరంకుశంగా అమలు పరచబడుతున్నయ్.

ఏడాదిగా నేటివిటీ ఉత్తర్వు అమలు జరిగిన పద్ధతి చూద్దాం. సూత్రాలు కూడా ప్రక్కకునెట్టి స్పెషల్ ఆఫీసర్లు విచ్చలవిడిగా వేలాది బదిలీలు చేశారు, ఫలితంగా సద్వినియోగం కావల్సిన కోట్లాదిరూపాయలు టి.టి.ఏ.ల రూపంలో దుబారాఅయినాయి. దిక్కూ దివాణం లేకుండా విసిరి విసిరి కొట్టబడిన వేలాదిఉపాధ్యాయులు పిల్లాజల్లాతో, వలసపోవాల్సి వచ్చింది. సంసారఝంఝూటంల్లో చిక్కుకొని అలా పోలేనివారు ఎంతదూరమైనా ఏరోజుకారోజు చీకటితో ప్రయాణమై ప్రొద్దుపోయేసరికి ఇంటికి చేరుకోవల్సిన దుస్థితి ఏర్పడింది. ఎవరో అన్నట్టు ... పాఠశాలలు ఎక్కడ ఉన్నాయి? బస్సుస్టాండుల్లో రైల్వే స్టేషన్లలో ... సైకిళ్ళమీద ... రోడ్లమీద ... నిత్యం నడయాడుతూ సంచరిస్తూ కన్పించాయి.

వెళ్ళినవారికి కొంపలు దొరక్క, వెళ్ళనివారికి స్థిమితం చిక్కక, పిల్లలకు చదువులులేక, ఎవరికీ సుఖంలేక, చెట్టుకొకరుగా పుట్టకొకరుగా ఎందుకీ తతంగం జరిపిందో ... దానివలన లాభం ఏమిటో ప్రభుత్వానికే తెలియాలి!

నేటివిటీఉత్తర్వు వెలువడిన వెంటనే ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తన ప్రకటనలో అటవికమైన నేటివిటీ సూత్రాన్ని అమలు జరిపినందువల్ల 40 శాతం మంది అంటే 60 వేల మంది ఉపాధ్యాయులు వారి కుటుంబాలతో దాదాపు లక్షన్నరమందిని గొర్రెలమందగా తరలించటమవుతుందనీ, టి. టి. ఎ. ల క్రింద కోటిరూపాయలకు పైగా వెచ్చించాల్సివస్తుందనీ, విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్థిరత్వం లేక పాఠశాలలు అశాంతికి నిలయాలౌతాయ'ని స్పష్టంగా హెచ్చరించటం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేవటానికి 76 ఏప్రియల్‌లో 20 వేల సంతకాలతో మహజరు సమర్పించి నిరసన తెల్పటం జరిగింది.

శాసనమండలి సభ్యులు ఈ విషయంపై నిర్విరామకృషి చేశారు. కాని యేం లాభం? అరకొర ప్రయోజనాలుతప్ప 'నేటివిటీ నిషేధం' ఇంకా వెన్నాడుతూనేఉంది.

వెలువడిన జి. ఓ. వలన సమితి ఉపాధ్యాయులకు కొంతవరకు వెసులుబాటు కల్గినా, జిల్లాపరిషత్ టీచర్లను మాత్రం మరింత కృంగదీసింది. స్వంత తాలూకాలోకి అడుగుపెట్టరాదనే నిషేధం అలాగేఉంది.

ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండిపట్టును మానుకొని, విద్యాభివృద్ధికి గొడ్డలిపెట్టయిన నేటివిటీ సూత్రాన్ని వెంటనే ఎత్తివేసి పాఠశాలల్లో ప్రశాంత పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

## యు. టి. యఫ్. కు వరల్డు టీచర్స్ ఫెడరేషన్ ఆహ్వానం

ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య (యఫ్. ఐ. యస్. ఇ.) 30 వ వార్షికోత్సవము మాస్కోలో జూన్ 27 నుండి జూలై 1 వరకు జరుగుచున్న సందర్భంగా, అందు పాల్గొనవలసిందిగా, ప్రాగ్‌నుండి జూన్ 4న 444 177_డి.ఆర్/2జె. గల లెటరుద్వారా ఆహ్వానించారు.

అయితే ఆహ్వానం జూన్ 18న చేరినందువల్ల, యు. టి. యఫ్. ద్వితీయ మహాసభల హడావిడిలో వున్నందువల్ల హాజరు కాలేకున్నామని నిర్వాహకులకు తెలియ జేయడమైనది.

# శాసన సభ, శాసన మండలులకు
# 12 వేల సంతకాలతో మహా విజ్ఞప్తిపత్ర సమర్పణ

ఉపాధ్యాయులకు చెందిన వివిధ తక్షణ సమస్యలపై జూలై 21 న 12 వేల సంతకాలతో రాష్ట్ర యు. టి. యఫ్. ఆందోళనా కార్యక్రమంలో భాగంగా ఉభయ శాసన సభలకు మహా విజ్ఞప్తి పత్రం సమర్పింపబడింది. అసెంబ్లీకి శ్రీ ఓంకార్ గారి ద్వారా, శాసనమండలికి శ్రీ మాణిక్యాలరావు, మాధవ రావుగార్ల ద్వారా ఆ విజ్ఞప్తి పత్రాలు అందజేయబడ్డాయి.

ఎయిడెడ్ టీచర్లకు కుటుంబ సంక్షేమ పథకం, 1958 రీఫిక్సేషన్, జీతాల డైరెక్టు పేమెంటు ఉత్తర్వులివ్వాలనీ; అన్ క్వాలిఫైడ్ అన్‌ట్రయిన్డ్ టీచర్లకు జీతాలలో ట్రయినింగు అవకాశాలు కల్పించాలనీ; నేటివిటీ ఉత్తర్వు రద్దుచేయాలనీ; డి.ఏ మెర్జ్‌డ్ స్కేళ్ళ అసంబద్ధాలు, స్పెషల్ పే అలవెన్సులు, అదనపు ఇంక్రిమెంట్లు, తెలంగాణా సేఫ్‌గార్డ్స్ వేతన నిర్ణయాలపై తగు ఉత్తర్వులివ్వాలనీ; కంపల్సరీ డిపాజిట్ మొత్తం సొమ్ము ఉద్యోగులకు చెల్లించాలనీ; నిర్బంధ రిటైర్‌మెంట్‌కు గురయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి ఉద్యోగాల్లో నియమించాలనీ; 1968 పూర్వపు ఎరియర్స్ వెంటనే ఇవ్వాలనీ; సెలక్షన్ గ్రేడ్ సౌకర్యం అన్ని కేడర్ల వారికి కల్పిస్తూ 1976 వరకుగల పోష్టులు విడుదల చేయించాలనీ; అన్నితరగతుల ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులందరినీ అప్‌గ్రేడ్‌చేసి ప్రమోషన్ ఇవ్వాలనీ; అదనపు అర్హతలుగల వారికి క్రాస్ కేటగిరీ పద్ధతిలో ప్రమోషన్లు ఇవ్వాలనీ; రిటైర్‌మెంటు వయసు 60 సం॥లుగా పెంచాలనీ, నాన్ డి. యస్. సి. టీచర్లను నియామకపు తేదీనుండి సర్వీసు రెగ్యులరైజ్ చేయాలనీ, పిల్లల విద్యాసౌకర్యాలకు ఆదాయ పరిమితి పదివేలకు పెంచాలనీ, ప్రభుత్వోద్యోగులకు గల సరెండర్ లీవు, విద్యా అలవెన్సులు, మెడికల్ అలవెన్సులు, మొదలగు సౌకర్యాలన్నీ ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలనీ, ప్రధానోపాధ్యాయులను, కాలేజీ ప్రిన్సిపాల్స్‌ను నాన్‌వెకేషన్ డిపార్టుమెంటుగా గుర్తించి ఆ సౌకర్యాలన్నీ వర్తింపజేయాలనీ, 1969 నుండి లిబరలైజెడ్ పెన్షన్ అమలు జరపాలనీ, కనీస పెన్షన్ రు. 100/- లుగా మార్చాలనీ, జూనియర్ లెక్చరర్ల సర్వీసు క్రమబద్ధం చేయాలనీ, 5 సం॥లు ఆ పైన సర్వీసుగల వారికి 700-1600 స్కేలు అమలుపరచాలనీ, 5సం॥ల లోపల సర్వీసుగల వారికి 530-1050 స్కేలు ఇవ్వాలనీ, డిగ్రీ కాలేజీ లెక్చరర్లుగా జూనియర్ లెక్చరర్లకు ప్రమోషన్‌లో ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇవ్వాలనీ, జూనియర్ కాలేజీలలోని సెకండరీ స్టాఫ్‌ను ప్రభుత్వ సర్వీసులోకి వెంటనే విలీనం చేసుకోవాలనీ ఆ విజ్ఞప్తి పత్రంలో కోరబడింది.

---

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# ద్వితీయ విద్యా మహాసభలు
### ఖమ్మం జూబిలీ హాలులో, ఆగస్టు 17, 18 తేదీలలో

పాల్గొను ముఖ్యులు :

శ్రీ పి. సి. చుందర్ (కేంద్ర విద్యా శాఖా మంత్రి)
శ్రీ సత్యప్రియరాయ్ (పశ్చిమ బెంగాల్ మాజీ విద్యామంత్రి, అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు)
శ్రీమతి అనిలదేవి (ప్రధాన కార్యదర్శి, అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘం)
శ్రీ శివదాతమీనన్ (కేరళ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి)
శ్రీ భరత్‌రామ్ (పార్లమెంటు సభ్యులు, పంజాబ్ ఉపాధ్యాయ నాయకులు)
శ్రీ త్రిలోచన్ సింగ్ రాణా (పంజాబ్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు)
శ్రీ సోహన్‌లాల్ (హర్యానా శాసన సభ్యుడు, ఉపాధ్యాయ నాయకుడు)
శ్రీ వై. వి. సుబ్బారావు (ప్రధాన కార్యదర్శి, ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ప్రైమరీ స్కూలు టీచర్స్ అసోసియేషన్)
శ్రీమతి రాధారుక్మిణి (తమిళనాడు ఉపాధ్యాయ సంఘ నాయకురాలు)

ప్రముఖ జర్నలిస్టు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు
ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రి శ్రీ యమ్. వి. కృష్ణారావు
విద్యాశాఖా డైరెక్టర్లగు శ్రీ ఆదినారాయణ, శ్రీ రామచంద్రన్, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి. యస్. శాస్త్రి
ఢిల్లీ, అస్సాం, మహారాష్ట్రల నుండి సౌహార్ద ప్రతినిధులుగా ఆయా రాష్ట్రాల ఉపాధ్యాయ నాయకులు
రాష్ట్రంలోని ప్రముఖ విద్యావేత్తలు, వైస్‌ఛాన్సలర్లు, వివిధరంగాల ప్రముఖులు మహాసభల్లో పాల్గొనుటకంగీకరించారు
మహాసభలలో పాల్గొను ప్రతినిధులకు ఆన్ డ్యూటీ సౌకర్యానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

ఇట్లు,

**ఆహ్వాన సంఘం**

# ఖమ్మం మహాసభల దిగ్విజయానికి రాష్ట్రమంతటా కార్యకర్తల జైత్రయాత్ర

## అన్ని వర్గాల ప్రజలనుండి అంచనాలకుమించిఆదరణ

ఆగస్టు 17, 18 తేదీలలో ఖమ్మంలో జరుగనున్న యు. టి. యఫ్. రాష్ట్ర విద్యామహాసభల ప్రచారం, విరాళాల సేకరణ రాష్ట్రమంతటా ఉధృత స్థాయినందుకొన్నది. మహాసభల దిగ్విజయానికి ఖమ్మంజిల్లా కార్యకర్తలు అపూర్వ దీక్షతో నిశ్శ్రమయుతంగా కదిలి, జూన్ మాసాంతానికే తమకోటా రు. 22 వేలు అధిగమించటం జరిగింది. జూన్ 24నుండి 30దాకా భద్రాచలం ఏజన్సీ ఏరియాలో జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ లక్ష్మయ్యగారి నాయకత్వాన (ఎడిటర్)శ్రీ మైనేని మాల్యాద్రి గార్లు భద్రాచలంతోను, చర్ల, దుమ్ముగూడెం, కూనవరం ఏరియాలు పర్యటించిస్థానిక కార్యకర్తల సహకారంతో వివిధవర్గాల ప్రజల్ని కలిసి విరాళాలు సేకరించారు. కలుసుకొన్న ప్రతివారూ కనీవినీ ఎరుగని ఆదరణ చూపటం జరిగింది. చర్ల జడ్. పి. హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ సుబ్బారావుగారు అలాగే దుమ్ముగూడెం హైస్కూలు టీచర్లు అపూర్వంగా సహకరించటం వలన అప్పటికప్పుడు రు. 2,700 వసూలు కావటం. మరో రు. 1300 వాగ్దానాలు పొందటం జరిగింది.

—అలాగే కృష్ణాజిల్లాశాఖ తమకోటానధిగమించటానికి తీవ్రకృషి సాగిస్తున్నది. గన్నవరం సమితినుండి రు. 200లు కైకలూరు సమితినుండి రు. 100/- ఆహ్వానసంఘానికి పంపటం జరిగింది.

— వరంగల్ జిల్లాశాఖ 19-6-77 న శ్రీ పి. రఘుపతి గారి అధ్యక్షతన విస్తృత కార్యవర్గ సమావేశం జరిపి తమ కోటా అధిగమించటానికి కార్యక్రమం తీసుకొన్నది. రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. భద్రయ్య నర్సంపేటలో స్థానిక దాతల్ని కలిసి విరాళాలు సేకరించి జమ పెట్టటం జరిగింది. రెండు టూరిస్టు బస్సుల్లో ప్రతినిధులు రావటానికి తగుఏర్పాట్లు చేసుకొంటున్నారు.

— నల్లగొండ జిల్లాలో కోటాలకుమించి వసూళ్ళు సాగుతున్నాయి. మహాసభల గురించి ఆయాప్రాంతాల్లో గోడలపై వ్రాయాలని, పోష్టర్లద్వారా విస్తృత ప్రచారం చేయాలని విరివిగా ప్రతినిధుల్ని పంపాలని కార్యక్రమం తీసుకొన్నారు.

—తూర్పుగోదావరిజిల్లా కార్యకర్తలు ప్రతిసమితిలోను ఉధృతంగా కదలి తమ కోటాలో చాలాభాగం వసూలుచేసి పంపటం జరిగింది.

— ప. గో. జిల్లాలో దొడ్డిపట్ల సెంటర్ 60మంది ఉపాధ్యాయులు రు. 300/- మొగల్తూరు సెంటర్ రు. 200/- నరసాపురం, మత్స్యపురి, బయ్యనపాలెం సెంటర్లు తలావంద చొప్పున వసూలు చేశారు. మిగిలిన సమితులు ఉత్సాహంగా కోటాలు పూర్తిచేస్తున్నారు. పాలకొల్లు, భీమవరం పట్టణాలు తమకోటాల్ని అధిగమించాయి. 200మంది ప్రతినిధులు మహాసభలకు రావాలని నిర్ణయించుకోవటం జరిగింది.

ప. గో. జిల్లా, తూ. గో. జిల్లాలనుండి కొబ్బరికాయలు, కూరగాయలు విరివిగా సప్లై చేయటానికి అక్కడి కార్యకర్తలు పూనుకున్నారు.

గుంటూరు జిల్లాలో ప్రతిసమితి నుండి రు. 250 లు వసూళ్ళకు కార్యక్రమం తీసికొని వుధృతంగా కదిలారు.

నెల్లూరు జిల్లా కార్యకర్తలు తమ కోటా అధిగమించటానికి కార్యక్రమం తీసుకొని రు. 225 లు జమ పెట్టటం జరిగింది.

ప్రకాశం జిల్లా, కొరిశపాడు సమితి కౌన్సిల్ సమావేశ సందర్భంలో సభ్యులు ఉత్సాహంతో ముందుకొచ్చి రు. 1116లు చందాలు వేశారు. ఇంకా ఎక్కువ వసూళ్ళకు దీక్షబూనారు. హైదరాబాద్ శాఖనుండి రు55లు జమపెట్టడం జరిగింది.

—ఈ విధంగా కదిలిన పట్లా ప్రజల అపూర్వాదరణ, సహకారంద్యోతకం కావటంవల్ల కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం ఇనుమడించి ద్విగుణీకృతోత్సాహంతో ముందుకుపోతున్నారు.

కార్యకర్తలారా! కదలకపోవటమే మనలోటు. కదలండి! కదిలించండి! ఖమ్మం మహాసభలను దిగ్విజయం చేయండి! ఐక్యఉపాధ్యాయచరిత్రలోనూతనపుటల్ని చేర్చండి!


**BHAGAWAN & CO.,**

**Publishers & Book-Sellers**

**11-6-10, Church Street,**
**CHITTOOR. (A.P.) 517001.**

**A Golden opportunity For VII Class Pupils**

BHAGAWAN'S ENGLISH. TELUGU & HINDI ASSIGNMENTS FOR PRACTICE

(Model paper Issued by Department G. O. No. 1095, Edn. dt. 6-12-76)

These practice Assignments, prepared by teachers of vast experience, who have actually taught the subjects for over 30years, will lead the pupils to master the art of answering the Question papers, with ease and confidence. The Assignments will also provide guidelines to the teachers of ENGLISH, TELUGU & HINDI and give a correct perspective of the new methods. There is also scope for giving good grounding to the pupils. Try once and you are sure to appreciate these assignments prepared with special care. These "PRACTICE ASSIGNMENTS" are Valuable desk work Books.

A discount of 33⅓% will be given headmasters and teachers, who purchase not less than 20 copies of each subject, at a time.

Soliciting your kind patronage :

READY FOR SALE

| | | |
|---|---|---|
| English | Assignment | Price Rs. 2-00 |
| Hindi | ,, | ,, Rs. 2-00 |
| Telugu | ,, | ,, Rs. 2-00 |

N.B :-2 nd Class Seience, Social Studly Maths TextBooks are also available.


శ్రీ యం.మాధవరావు (యం.యల్.సి.) గారి కుమార్తె చి. సౌ. నళిని, చి. రాధాకృష్ణమూర్తి వివాహం, కావలిలో విశ్వోదయ గరల్స్ హాస్టల్‌లో 12-5-77 న జరిగింది. వధూవరులకు మా శుభాకాంక్షలు. సం॥

# ఉపాధ్యాయులు స్వగ్రామాలలో పనిచేయరాదనే నిబంధన వెంటనే తొలగించాలి

## యు. టి. యఫ్. కార్యవర్గం డిమాండ్

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం 1977 జూలై 17న విజయవాడలో శ్రీ కె. నారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ కె. నారాయణరావుగారి తొలిపలుకుల తరువాత శ్రీ ఎ. వెంకటస్వామి, కార్యదర్శి నివేదిక శ్రీ మైనేని వెంకటరత్నం పత్రికా నివేదిక ప్రవేశపెట్టేరు. జిల్లారిపోర్టులు ప్రవేశపెడుతూ శ్రీయుతులు యం. యేసురత్నం, యస్. ఆర్. పోలిశెట్టి, యం. రాయన్న, యం. కోటయ్య, యం. పోతురాజు, సి. మహదేవరెడ్డి, పి. సత్యనారాయణ, కె. భద్రయ్య, జి. లక్ష్మయ్య, యం. నరహరి, పి. కృష్ణమూర్తి, కె. తిరుపాలు, వి. శ్రీరామమూర్తి, పి.వి. సుబ్బరాజు, యన్. సీతారామాచారి, ప్రభృతులు చర్చలలో పాల్గొనిరి. నివేదికలుఆమోదించబడినవి.

ఆగస్టు 17, 18 తేదీలలో ఖమ్మంలో జరుగనున్న ద్వితీయ విద్యా మహాసభలు జయప్రదం చేయాలని, అందుకు కార్యక్రమం కోటాలు తీసుకొన్నారు. కోటాలు రెట్టింపు వసూలు చేయుటకు నిర్ణయాలు గైకొన్నారు. ఐక్యఉపాధ్యాయ పత్రిక స్పెషల్ కాంపెయిన్ ఆగస్టునుండి మొదలుపెట్టి 2 వేల పత్రికలు చేర్పించాలని జిల్లాల వారిగా కోటాలు తీసుకోబడినవి. ఉద్యమ నిర్మాణానికి శక్తివంతంగా కదిలి మిగతా జిల్లాలలోకూడా శాఖలు ఏర్పాటుకు నిర్ణయించబడింది.

ఈ క్రిందితీర్మానములుఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

1. ప్రభుత్వము, బదిలీలపై ఇటీవల విడుదల చేసిన వుత్తర్వునందు స్వగ్రామము, స్వంత తాలూకా ప్రక్కకు బదిలీ చేయవచ్చుననుట, వారిలో మరింతఆందోళన కల్గించింది. జిల్లా పరిషత్తులలో పనిచేయు వుపాధ్యాయులు స్వంతతాలూకాకు రారాదనటం దారుణం. యీ అస్తవ్యస్త పరిస్థితు లన్నింటికి మూలం నేటివిటీ సూత్రాన్ని యింకా ఏదోఒకరూపంలో కొనసాగించటమే కాబట్టి వెంటనే ఉపాధ్యాయుడుస్వగ్రామములో పనిచేయరాదనే నేటివిటీసూత్రాన్ని జి. ఓ. నుండి ఎత్తివేయాలని కోరుతున్నాము.

2. అపరిష్కృత సమస్యల పరిష్కారానికి రాయబారాలు కో-ఆర్డినేషనులు విఫలంకాగా ఉపాధ్యాయులు వాటి పరిష్కారమునకు ప్రత్యక్షచర్యకు దిగటం తప్పని సరి అవుతున్నది. గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, తూ. గో. జిల్లా శాఖలు రాజోలు, మొవ్వ సమితి శాఖలలో ప్రత్యక్షచర్యకు నోటీసులు యిచ్చాయి. వెంటనేప్రభుత్వం జోక్యంకల్గించుకొని వాటినిపరిష్కరింప గోరుతున్నాము.

3. సి. డి మొత్తముసొమ్ము వెంటనే ఉద్యోగులకు చెల్లింపకోరుతున్నాము.

4. నిర్బంధంగా రిటైర్ చేయబడిన వారందరికీ వెంటనే తిరిగి సర్వీసులోనికి తీసుకోవాలని కోరుతున్నాము.

5. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులందరిని అప్ గ్రేడు చేయుట, 1969నుండి లిబరలైజ్ పెన్షన్ అమలుజరుపుటకు అంగీకరించిన ప్రభుత్వ 21అంశాల ఒప్పందాన్ని అమలుజరిపించ కోరుతున్నాము.

6. 1-5-67తరువాత నల్గొండ, వరంగల్లు మొ॥ జిల్లాలలో నియమించిన ఉపాధ్యాయులకు 1-3-76నుండి జీతాలులేవు వెంటనే జీతాలు చెల్లింపుకు తగుచర్యలు గైకొవాలని కోరుతున్నాము.

7. పిల్లల విద్యా సౌకర్యాలకుగాను, ఉద్యోగుల ఆదాయ పరిమితి పదివేలకు పెంచాలని కోరుతున్నాము. ఇటీవల కొన్ని వర్గాలకే పరిమితంచేసిన ఆరువేల ఆదాయ పరిమితి అందరికీ వర్తింపజేయ కోరుతున్నాము.

8. నేటికి సి.డి. మొదటి వాయిదా మొగల్తూరు, ఈమని, నింజమూరు, విస్సాకోడూరు మొ॥ సమితులలో చెల్లించలేదు. వెంటనే చెల్లింపులకు తగు జాగ్రత్త చర్యలను గైకొనాలని కోరుచున్నాము.

9. హైకోర్టులో సం॥రాల తరబడి పెండింగులో వున్న కేసులు వెంటనే పరిష్కరించి, జీతములు లేక ఇబ్బందిపడుతున్న ఉపాధ్యాయులకు రక్షణ కల్గింప కోరుతున్నాము.

10. జూనియర్ కాలేజీలకు చెందిన సెకండరీ స్టాపు నంతటినీ ప్రభుత్వ సర్వీసులోనికి విలీనీకరణ చేసుకోవాలని ఆ సిబ్బందిని ప్రత్యేక యూనిట్ గా పరిగణించి, సీనియారిటీ ప్రాతిపదికపై సెలక్షను గ్రేడు లిస్టులు కేటాయించి అమలు జరపాలని కోరుతున్నాము.

11. బ్రాంచి పోస్టుమాస్టరులుగా పనిచేయుచున్న ఉపాధ్యాయులను, 1978 జూన్ ఆ తరువాత కూడా కంటిన్యూ చేయుటకు తగు చర్యలు గైకొనాలని కోరుచున్నాము.

12. విజయవాడఔట్టినగర్ యస్.యస్.కె.జె.యం.యు.పి. స్కూలు ఉపాధ్యాయులకు నాల్గు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం గర్హణీయం. వెంటనే ఉపాధ్యాయులకు నేరుగా జీతాలు చెల్లించాలని, ఆ పాఠశాలను ప్రభుత్వం సాధీనం చేసుకోవాలని కోరుతున్నాము

---

## మొవ్వసమితిలో ధర్నా నోటీసు

కృష్ణాజిల్లా, మొవ్వసమితిలో దీర్ఘకాలంగా అపరిష్కృత సమస్యలు పేరుకొని వున్నయ్. వాటి పరిష్కారానికి సమితి యు.టి.యఫ్.శాఖ రాయబారాలద్వారా విజ్ఞప్తులద్వారా ఎంత కృషి చేసినా సమితి అధికారులు వాటిని పెడచెవిన పెట్టటం జరుగుతున్నది. చివరికి గత్యంతరంలేని పరిస్థితిలో సమితి శాఖచే ధర్నా నోటీసు ఇవ్వటం జరిగింది.

టేకెనోవర్ టీచర్ల రీఫిక్సేషన్, బదిలీ టి. ఎ. లు, కంటెక్టిన్సీల ఎరియర్స్, అక్రమ సస్పెన్షన్లరద్దు, జీతాలసక్రమ బట్వాడా మొదలైన సమస్యల్ని 27-7-77 లోపల పరిష్కరించాలని, లేనిచో సమితి ఆఫీసుముందు 2-8-77 నుండి ధర్నా చేయుగలమని సమితిశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ వి. చంద్రయ్య, శ్రీ పి. సోమయ్యగార్లు బి.డి.ఓ.గార్కి తదితర అధికారులకు నోటీసులు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్నిశాఖలూ బలపరచుతూ బి.డి.ఓ. గార్ని డిమేండ్ చేసి తోడ్పడవలసిందిగా వారు కోరుతున్నారు.

## జీవిత చందాలు



**132. శ్రీమతి టి. సుజానితమ్మ, ముంజవరం, తూ. గో. జిల్లా**

128. శ్రీ పి. నరసింహారావు, మధిర, ఖమ్మంజిల్లా
129. శ్రీ జి. సత్యనారాయణ, భూపయ్యచెరువు, ప. గో. జిల్లా.
130. శ్రీమతి యన్. ఎస్తేరు, తోలేరు, ప. గో. జిల్లా
131. శ్రీ యమ్. ప్రభాకరరావు. మొగల్లు, ప.గో.జిల్లా
133. శ్రీ యన్. భానుమూర్తి, రాయకుదురు, ప. గో. జిల్లా
134. శ్రీ యమ్. వెంకట్రామయ్య, భీమవరం, ప. గో. జిల్లా

సవరణ : గతసంచికలో 124 నెం. 'శ్రీ యం. పోతురాజు, సిద్దనకొండూరు' అనివుండాలి.

— అందరికీ మా అభివందనలు !

### కోరుకొల్లు, డి. యన్. అర్. హైస్కూలులో సరిగా జీతాలు అందనిస్థితి

ప. గో. జిల్లా, కోరుకొల్లులోని శ్రీ డి. యన్. అర్. హైస్కూలు మేనేజిమెంటు సిబ్బందికి రెగ్యులర్‌గా జీతాలు చెల్లింపక, వచ్చిన జీతాల్లోకూడా కోతబెడుతూ ఇబ్బందుల పాలు చేస్తున్నారు. దానివలన విధి నిర్వహణలోకూడా అనేక ఆటంకాలు కల్గుతున్నాయి. ఆ విషయాన్ని డి. యి. ఓగారి దృష్టికితెస్తూ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. ఆర్. పోలిసెట్టిగారు దానిపై వెంటనే చర్యలుతీసుకోవాలని, డైరక్ట్ పేమెంట్ పద్ధతిలో జీతాలుచెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.


# విజయలక్ష్మి విలాస్

**Opposit State Bank**

## కన్నావారి తోట, గుంటూరు-4

రుచికి, శుచికి, శుభ్రతకు మా ప్రత్యేకత

డిన్నర్లకు, టీపార్టీలకు మా ప్రత్యేకత

ఒకసారి దయచేయండి! ఒకసారి ఆర్డరివ్వండి!

మా ప్రత్యేకత మీకే తెలుస్తుంది

# కవితలు గేయాలు!

## వార్త!

— శ్రీ అడిగోప్పుల వెంకటరత్నం

ఇదిగో వార్త వినండి ! వినండి
ఊపిరి బిగపట్టనక్కర్లేదు
గుండె రాయి కానక్కర్లేదు
సాధారణ వార్త... రోజూ జరిగే వార్త
చిన్న చిన్న అక్షరాల్లో
మధ్య పేపరు మూలలో
మూడు లైన్ల వార్త..!
    –పాలనిస్తున్న పసిపాప తల్లిపై
    ఫారిన్ కారెళ్ళి పోగా
    ఇద్దరూ పచ్చడి పచ్చడి అయ్యారు
    ఏ పచ్చ దెవ్వరిదో తెలియకుండా !

* * *

ఇదిగో... అందరూ వినాల్సిన వార్త!
పెద్ద పెద్ద అక్షరాల వార్త
ముందు పేజీలో ముఖ్యవార్త
ఆందోళన చెందవలసిన వార్త
    –మంత్రిగారికి పడిశం పడితే
    రెండ్రోజులు విశ్రాంతి !
    అధికారుల, అనధికారుల
    విడుపులేని పరామర్శలు

* * *

ఇదిగో వార్త
–మనస్సు పాడుచేసే వార్త
మహా భయంకర వార్త
వినాలి ... వినాలి
    అరె ... అదేమిటి ?
    అంతా వెళ్ళిపోతున్నారు ?
    మీకోసం చదువుతుంటే ...
    మీకు తెలియాల్సిన విషయాలైతే ... !

---

కానుకలు : తమబిడ్డలు చి॥ వి. అజయ్‌కుమార్, చి॥ సుజాత పదవ తరగతి పరీక్షలో వరుసగా ప్రథమ, ద్వితీయ, శ్రేణులలో ఉత్తీర్ణులైన సందర్భంలో శ్రీ వి. సూర్యనారాయణ రాజు (తూ. గో జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి) శ్రీమతి రాధా మణిగార్లు ఇచ్చిన కానుక 58/-

# బ్రతకలేని....

(కథానిక)

శ్రీ వి. సంపత్కుమారాచార్య, యం.ఏ.

ఆ రోజు ఆదివారం. ఆ క్రితంరోజే కొత్త ఇంట్లో చేరేము. ప్రొద్దున్నే తాపీగా అరుగు మీదికివచ్చి బజారంతాపరికించి చూడసాగాను.

'రద్దీ అయిన వీధే.... అంతదూరంలో కొళాయి. రెండు సందు లవతల మార్కెట్ ... సమీపంలో బడ్డీకొట్టు... ఫరవాలా !' అని తృప్తిపడుతుండగా ఎదురింట్లోంచి ఎవరో ముసలాయన నావైపే చూస్తూ వీధిలోకి వచ్చాడు. 'ఆయనే ఇంటి ముందు సైన్‌బోర్డులోని రిటైర్డ్ పోలీసాఫీసర'ని గ్రహించాను.

ఆయన వస్తూనే 'ఇంట్లోకి నిన్ననే వచ్చినట్లున్నారు ?' అని పలకరించాడు.

అవునన్నట్టుగా తలూపేను.

'ఏం చేస్తుంటారు ?' మళ్ళీ ప్రశ్న.

చెప్పేను 'పంతులు గిరి' అని

— దానితో ఆయన ఉత్సాహం నీరుగారిపోయింది.

'పంతులు పనికూడా ఒక ఉద్యోగమేనా?' అన్నట్లుంది ఆయన భావం. పోనీ ఆయన కోసమైనా నేను ఏ బ్యాంకు కేషియర్‌నో, ఓ ప్రైవేటు ఫర్మ్ మేనేజరునో, గొప్ప బిజినెస్ మేన్‌నో, అదీగాకపోతే ఎట్లీస్ట్ ఆయనకి ఉపయోగించే ఓ కలెక్టరాఫీసు గుమాస్తానో అయివుంటే బాగుండేదేమో!'

నిట్టూర్చాను... ఆయనకి నిరాశ కలిగించినందుకు... 'ఏమిటో... మనుషులు!' అనుకొంటూ.

అంతలో కూరలమ్మే ముసలమ్మ వచ్చింది. 'కొత్తగా యీ యింట్లోకి వచ్చారాబాబూ!' అని అడుగుతూ.

'ఈ ఇంట్లో మీరురాకముందు తాసీల్దారుగారింబ్రోతు ఉండేవాడండి ! ఆరు రోజూ రెండ్రూపాయల కూరలు కొనే వారండి! ఎప్పటిడబ్బులు అప్పుడు ఇచ్చేవారండి ... ఇంతకీ కూరలేమైనా యిమ్మన్నారా ? వంకాయలు తాజావండి కిలో రెండున్నర! రెండు కిలోలిచ్చేదా ?' అంది ... ఊపిరితిరక్కుండా ... టెక్నిక్కంతా ఉపయోగించి.

'కిలో రెండున్నర' అనగానే నా గుండె గుభేలుమంది.

ఇల్లు ఖాళీజేసివెళ్ళిన దవాలు బంట్రోతుతో సమానంగా పోటీ చెయ్యలేని అభాగ్యుడినని తిడుతుందేమోనని అనుకొంటూనే...'ఓ పావు కిలో యివ్వు !' అన్నాను.

'తోటకూర కట్టెంత ?' అడిగేను మళ్ళీ.

'పావలా'

'కట్టలో నాలుగు మొక్కలులేవు... పావలాయా ?' అని ఆశ్చర్యపడుతుండగానే ... ఆవిడ ఎలా కనిపెట్టిందో ఏమో, "బాబూ... తమరు బళ్ళో పాటాలు చెప్తారాండీ!" అని అడగనే అడిగింది.

ఆ ప్రశ్నవినగానే నేను ఉలిక్కి పడ్డాను.

పంతులు పనంటే కూరలమ్మికికూడా అలుసేనన్నమాట!

నా జీవితంకన్నా గంపలో వంకాయలే గొప్పవన్నట్టుగా

గర్వంగా గంప నెత్తినబెట్టుకొని వెళ్తున్న ఆ ముసిల్దాన్ని చూస్తుంటే నామీద నాకే కోపంవచ్చింది.

మొన్నకూడా అంతే. ఇంటి యజమాని దగ్గరకు పోర్షన్ అడగటానికి వెళ్ళితే 'మీరు స్కూలు మాష్టర్ కాదుగదా!' అన్నాడు అనుమానిస్తూ

'బాబూ! నేను స్కూలుమాష్టర్నే. మీకు నెలనెలా అద్దెయిస్తాను. తరచు ఇళ్ళు ఖాళీచేయను' అని హామీ పత్రం వ్రాసియిచ్చేంత హంగామాచేస్తేగాని ఇల్లు ఇవ్వలేదు.

— అవన్నీ తల్చుకొని ఉపాధ్యాయునికి సంఘంలో గౌరవం ఎప్పుడొస్తుందా? అని మథనపడుతూ దాన్నిగురించి ఓ వ్యాసం వ్రాయాలని ఇంట్లోకివచ్చి యీజీచైర్‌లో కూలబడ్డాను.

దాని దుంపతెగా దాని పట్టా కూడా పాతదేమో అదీ పర్రున చిరిగింది.

అక్కడి నుంచి లేచి చాప మీద కూర్చుని కాగితాలు కలం రెడీ చేసుకొని 'ఏమేవ్... కాఫీ!' అని కేకేశాను ప్రక్క గదిలో బొగ్గుల పొయ్యితో తంటాలు పడుతున్న ఇల్లాలిని.

ఆవిడ వెచ్చబెట్టుకు తెచ్చింది కాఫీ.

ఇస్తూ అంది గదా 'ఏమండీ! మీరేమీ అనుకోకుండా ఉంటే ... చిన్న మాట చెప్పనా? ఇలా రెండోసారీ, మూడోసారీ కాఫీలు తాగితేవీ ఆఫీసర్లకో సాగుతుందిగాని ముష్టి మూడొందల ఉద్యోగానికి ఎలా సాగుతుందండీ!' అన్నది... నిరసనగా.

నా చేతిలోకలంఆగిపోయింది ఆ హితోపదేశంవినగానే.

సుడిగాలి వేసి కాగితాలు ఎగిరి పోలేదుగాని ... నా భావాలు ... ఆవేశం... మా ఆవిడకూడా నా వుద్యోగాన్ని గురించి మాట్లాడ్డంతో... ఎక్కడికో పారి పోయాయి.

కాఫీ వేడిగానే వుంది... కాని నా వుత్సాహం మాత్రం చప్పగా చల్లారి పోయింది.

ఇక ఆ రచనా వ్యాసంగం ఆపి నిస్పృహగా ప్రక్కకి చూశాను. అక్కడ దిద్దాల్సిన కాంపోజిషన్‌కట్టలు... యూనిట్ టెస్టులు... తయారుచేయాల్సిన యూనిట్ ప్లాన్, లెసన్ ప్లానులు ఎదురు చూస్తున్నాయి.

'ఓహ్ ... నేను పంతుల్ని' అని మళ్ళీ గుర్తుకు వచ్చి యథా ప్రకారం గానుగెద్దు జీవితంలో పడ్డాను.



1977మే 25. 26, 27తేదీలలో మ॥నగర్ జిల్లా మార్చాలలోజరిగిన ఉద్యమ తరగతులు

# తూ.గో. జిల్లాశాఖచే ప్రత్యక్ష చర్యకు నోటీసు

10-7-77 న కాకినాడ యన్. జి. వో. హోంనందు జరిగిన జిల్లాకార్యవర్గ నిర్ణయం ప్రకారం అపరిష్కృతసమస్యల పరిష్కారానికి ప్రత్యక్ష చర్యకు జిల్లాకలెక్టరుకు నోటీసు యివ్వడం జరిగింది.

జిల్లా యందలి ఎయిడెడ్, మునిసిపల్ పంచాయితీ సమితి జిల్లాపరిషత్, ప్రభుత్వ పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుల అనేకసమస్యలు సంవత్సరములతరబడి పరిష్కారం గాక అపరిష్కృతంగా నున్నవని, అవి డి.ఇ.ఓ, జిల్లా పరిషత్ యల్. యఫ్ ఎగ్జామినరు, ప్రాజెక్టు ఆఫీసరు, సోషల్ వెల్ఫేరు ఆఫీసరు, సమితి, మునిసిపల్ ఆఫీసులతో పరిష్కారం కావాలని సదరు కార్యాలయాలలో ఆగష్టు 15లోగా వాటిని పరిష్కరింప చేయాలని, లేనిచో జిల్లా కలెక్టరు కార్యాలయము ముందు ప్రత్యక్ష చర్యకుపూనుకొంటామని తెలిపిరి.

శ్రీజిల్లాకలెక్టరు మొత్తం54 సమస్యలు పరిశీలించిరి,సదరు సమస్యలు అన్నిమేనేజిమెంట్లుకు పంపి పరిష్కారమునకు కృషి చేస్తానని తెల్పిరి. అందుకుగాను జూలై 30వ తేదీన జిల్లా పరిషత్తులో జిల్లా అధికారులతో, ఉపాధ్యాయ సంఘాలతో తన అధ్యక్షతన కో - ఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేస్తానని తెల్పిరి. ప్రతినిధివర్గములో శ్రీ పి. బి. ముత్తారావు, వి. సూర్యనారాయణరాజు, రాష్ట్రప్రధాన కార్యదర్శిశ్రీఎ. వెంకటస్వామి తదితరులు గలరు.


## 2, 3, 4, 5 తరగతులకు

## క్వార్టర్లీ ప్రశ్న పత్రాలు సిద్ధంగా ఉన్నవి

ఉపాధ్యాయ సోదరీ, సోదరులారా!

యు.టి.యఫ్. తూర్పుగోదావరిజిల్లా శాఖ పక్షాన గత సంవత్సరం తయారుచేసిన ప్రశ్న పత్రాలు తీసుకొని ప్రోత్సహించిన మీ అందరికీ అభివందనాలు.

మరల 1977 క్వార్టర్లీ పరీక్షా పత్రాలు మీ సూచనలు, సలహాల మేరకు యస్. ఇ. ఆర్. టి. మోడల్‌లో తయారైనవి.

వీటిద్వారా మిగిలిన ప్రతి పైసా యు.టి.యఫ్.కే చెందుతుంది. కాన కార్యకర్తలు, అభిమానులుసహకరించి మాకు మరింత ప్రోత్సాహ మీయ ప్రార్థన.

సొమ్ము ముందుగా పంపినవారికి పోస్టల్ ఖర్చులు ఉచితము.

రేటు : హిందీతో 5 వ తరగతి 0-35 పై.
2, 3, 4 తరగతులు 0-25 పై.

ఎ. లెనోర, కరస్పాండెంట్
యు.టి.యఫ్. ఎగ్జామినేషన్ సెంటర్,
ఎంప్లాయీస్ హోం, అమలాపురం-533 201

**గన్నవరంసమితి శాఖ :** 9-7-77 న కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ యం.వీసురత్నం, సమితి ప్రధాన కార్య దర్శి శ్రీ పి.శ్రీరాములు, శ్రీ యన్.నాగేశ్వరరావుగార్లు ప్రతి నిధివర్గంగా సమితి స్పెషల్ ఆఫీసరుగార్ని కలసి మెమొ రాండం ఇచ్చారు. దానిలో అసంబద్ధ బదిలీలను సవరించాలనీ, సీనియారిటీలిస్టు ఫైనలైజ్ చేయాలనీ, ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ కోరారు. బదిలీల విషయంలో తప్పక న్యాయం కలుగజేస్తామనీ, మిగిలిన సమస్యలు సత్వరం పరిష్కరిస్తామనీ శ్రీ స్పెషల్ ఆఫీసర్‌గారు అన్నారు.

**పెనుమంట్రసమితి:** 5-7-77 న సమితి ఆఫీసులో ఉపాధ్యాయ సమస్యలపై సమన్వయ సమావేశం జరిగింది. దానికి అధికారుల తరపున స్పెషల్ ఆఫీసర్, బి.డి.ఓ, ఇ.ఓ. (విద్య) సీనియర్, జూనియర్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్‌గార్లు తమ తమ సిబ్బందితో హాజరయ్యారు. యు.టి.ఎఫ్. తరపున సమితి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వి.నారాయణస్వామి, ఎ.సూర్యనారాయణ మూర్తి హాజరయ్యారు. వీరిచ్చిన 29 సమ స్యలలో చర్చనీయాంశాలు జాబితాను ఆమోదించారు. అందలి అంశాలన్నీ సత్వరమే పరిష్కరిస్తామనీ, ఎలిమెంటరీ స్కూళ్ళు 5 గం॥ మాత్రమే పనిచేయాలనే ఉత్తర్వు వెంటనే అమలు జరుపుతామని అధికారులు హామీ ఇచ్చారు.

**మహబూబ్‌నగర్ జిల్లాశాఖ :** తేదీ 4-7-77 న జిల్లాశాఖ పక్షాన జిల్లాపరిషత్, డి. ఇ. ఓ. కార్యాలయముతో ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలపై రాయబారం జరిగింది.

జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ కె. రామిరెడ్డి, ప్రధాన కార్య దర్శి శ్రీ యన్. విజయకుమార్, ఉపాధ్యక్షులు శ్రీ డి. వెంకట రెడ్డి, అలంపూర్ తాలూకా కార్యవర్గ సభ్యులు శ్రీ జానకిరాం రెడ్డి, కొల్లాపురం సమితిశాఖ కార్యదర్శి శ్రీ అంజయ్యగార్లు రాయబారంలో పాల్గొన్నారు.

వి. వి. నికేతన్ మహబూబ్‌నగర్‌లో పనిచేసి తొలగింప బడిన శ్రీ దొడ్డప్పగారిని తిరిగి తీసుకొనుటకు డి. ఇ. ఓ. గారు ఆర్డరు ఇచ్చినా మేనేజిమెంటు మొండివైఖరి డి ఇ ఓ కార్యా లయంలో ప్రస్తావించబడింది. సూపరింటెండెంట్ శ్రీశంకరప్ప గారు దొడ్డప్పవిషయం వారం రోజులలో పరిష్కరిస్తామనిరి. 8, 9, 10 తరగతులకు బోధిస్తున్న జూనియర్ పండితులకు ఇచ్చు అదనపు పే జాప్యం లేకుండా చెల్లించుటకు అంగీకరిం చారు. జిల్లా కామన్ బోర్డు పరీక్షలలో జరుగు అవక తవకలు సవరించుట లేదా బోర్డులురద్దుచేయుట జరుగుతుందని, ప్రత్యా మ్నాయంగా కార్యక్రమమును పరీక్షల విషయంలో ఏర్పాటు చేయుటకు వివిధ సంఘాల ప్రతినిధులను, సీనియర్ ప్రధానో పాధ్యాయులను సమావేశ పరచుటకు అంగీకరించారు.

జిల్లా పరిషత్‌లో కార్యదర్శి శ్రీ నర్సింగరావుగారు ప్రధాన సమస్యల పరిష్కారం త్వరలో చేస్తామని, కోఆర్డినేషన్ సమావేశములు ఏర్పాటుచేసి వివిధ ఉపాధ్యాయ సంఘాలకు తెలియజేస్తామనిరి. జిల్లాలో ఇంతవరకు కాని రెగ్యులరైజేషన్ పే అనామలీస్ మొదలగునవి త్వరలో పరిష్కరిస్తామనిరి. ఉపాధ్యాయుల బదిలీలు జి. ఓ. వచ్చిన వెంటనే మ్యూచ్‌వల్స్ అన్ రిక్వెస్టు మొదలగునవి చేస్తామనిరి.



తమ కుమారుడు చి॥ సాంబశివరావు, చి॥ సౌ॥ గిరిజల వివాహ సందర్భాన శ్రీ మైనేని, (ప్రధాన సంపాదకుడు) వసుంధరాదేవిగార్లు ఇచ్చిన కానుక 58/-

—చిరంజీవులకు, నూతన దంపతులకు
మా శుభాకాంక్షలు

---

## సామర్లకోట పట్టణంలో యు.టి.యఫ్. నిర్మాణం

సామర్లకోట పట్టణంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టణ కార్యకర్తలు జూలై 12, 13 తేదీలలో పర్యటించి సభ్యత్వము చేర్చి, శాఖ నిర్మాణం చేసిరి. అధ్యక్షులుగా శ్రీ కె. సుభానిసింగ్, ప్రధానకార్యదర్శిగా శ్రీఎ. సత్యనారాయణ కార్యవర్గ సభ్యులుగా శ్రీ సోల్‌మన్‌రాజు, శ్రీ ప్రసాదరావు, శ్రీ జితిన్ ప్రసాద్ ఎన్నికయిరి.

## సామర్లకోట కమీషనరుతో రాయబారం

పట్టణంలోగల ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై రాయబారం జరిగింది. సంవత్సరాలుగా ఖాళీగావున్న పోస్టులు వెంటనే నింపాలనీ, రీఫిక్సేషన్ చేయాలని, స్టేటస్ నిలపాలని, పి. యఫ్. స్లిప్పులు యివ్వాలని, కంటిన్ జెన్సీలు పెంచాలని, మొదలగు సమస్యలపై మెమొరాండము యిచ్చి చర్చలు సాగించడం జరిగింది. చర్చలతో మున్సిపల్ కమీషనరుగారు, మేనేజరుగార్లు పాల్గొనిరి. సమస్యలు వెంటనే పరిష్కరింపగల మని చెప్పిరి.

**చింతలపూడి సమితిశాఖ :** 4-6-77న సమితి నూతన కౌన్సిల్ శ్రీ పి. జోసఫ్‌గారి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి రిపోర్టు ఆమోదించిన పిదప జిల్లాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి పర్యవేక్షణలో అధ్యక్షు లుగా శ్రీ పర్సా జోసెఫ్, ఉపాధ్యక్షులుగా శ్రీ జి.కాంతయ్య, శ్రీ కె. గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. వెంకటరెడ్డి, కార్యదర్శులుగా శ్రీ యన్. సుబ్బరాజు, శ్రీ డి. జె పి. సవర్ణరాజు మరి 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్ని కయ్యారు.

# పరీక్షా సంస్కరణలు - ఒక పరిశీలన

రచన : ప్రొఫెసర్ హెచ్. ఎన్. శ్రీవత్స

(విద్యా పరిశోధన, శిక్షణ వ్యవహారాల జాతీయ సంఘం. పరీక్షా సంస్కరణల విభాగం అధిపతి)

విద్యాబోధన రంగంలో మరే ఇతర అంశం కంటే పరీక్షల విషయంలోనే ఎక్కువ విమర్శ వినవస్తూ వున్నది. యువతరం వారికి ఈ పరీక్షల విషయమై ఆందోళన ఎక్కువగా వున్నది. వారికి ఇలాంటి ఆందోళన కలగడం సహజమే. విద్యారంగానికి సంబంధించిన సమస్యలను సాంఘిక సమస్యలుగా పరిగణించి, వీటి విషయమై క్షుణ్ణంగా పరిశీలన జరిపి మన వనరుల దృష్ట్యా మనకున్న అవకాశాల దృష్ట్యా పరిష్కార మార్గాలు సూచించవలసి వున్నది. పరీక్షలు రద్దు చెయ్యాలని కొందరు తరచు విజ్ఞప్తి చేస్తూ ఉంటారు. వీరిని నేను కలుసుకొని ఈ విషయమై చర్చలు జరిపాను. ఈ చర్చల సందర్భంగా పరీక్షల మూలంగా కొన్ని ప్రయోజనాలు సిద్ధిస్తాయని ఏదో విధమైన పరీక్ష ఉండటం అవసరమేనని వారుకూడా అంగీకరించారు. పరీక్షా సంస్కరణల నిమిత్తం తీసుకోదలచిన చర్యల విషయమై కొంత వివరించవలసి వున్నది.

పాఠాలు కంఠతా పట్టవలసిన అవసరం లేకుండా చేసే విధంగా పరీక్షలను సంస్కరించాలన్నది ఒక సూచన. విద్యార్థులలో అవగాహన, అనువర్తన, విమర్శనాత్మక పరిశీలన విశ్లేషణ, సమీక్షా శక్తి పెంపొందింపజేసేవిధంగా పరీక్షలను సంస్కరించాలని వీరి వాదన. ఈ లక్ష్యం బాగుంది. ఎందుకంటే ప్రస్తుతపు పరీక్షలలో విద్యార్థులు ఆ యా విషయాలను ఎంతవరకు జ్ఞాపకం పెట్టుకొన్నారనేది ఒక్కటే పరీక్షిస్తున్నారు. అందువల్ల విద్యార్థులు భవిష్యత్తులో ఎదుర్కోవలసి వచ్చే జీవిత సమస్యల దృష్ట్యా అవసరమయిన సన్నాహాలు చేసుకోడానికి అవకాశం లేకుండా పోతున్నది. జీవితంలో ఎదురయ్యే వాస్తవ సమస్యలను గురించి వారికేమీ తెలియకుండా పోతున్నది.

ఇలాగే పరీక్షలు పాఠ్యభాగాలు అంతటికి సంబంధించి ఉండాలని మరికొందరు సంస్కర్తలు సూచించారు. ఇందువల్ల కూడా సత్ఫలితాలు కలుగుతాయి. ఇలా జరిగితే విద్యార్థులు ఏవో అక్కడక్కడ కొన్ని పాఠాలు, పద్యభాగాలు ఎన్నికచేసి చదవడం, అధ్యాపకులు తాము ముఖ్యమని భావించి ఎన్నిక చేసిన పాఠాలు మాత్రమే బోధించడం మాని వేస్తారు. ఈ మార్పు వస్తే విద్యార్థులు అన్ని పాఠాలు క్షుణ్ణంగా చదవడానికి మంచి ప్రోత్సాహం కలుగుతుంది. పరీక్షా పత్రాలలో అనేక రకాల ప్రశ్నలు ఉండాలనీ, ప్రశ్నల సంఖ్య పెంచాలనీ మరికొందరు సూచించారు. వాస్తవానికి ఇప్పటి ప్రశ్నాపత్రాలలో సుదీర్ఘమయిన సమాధానాలు వ్రాయవలసి వచ్చే ప్రశ్నలు మాత్రమే వుంటున్నాయి. పరీక్షా సమయము పరిమితంగా ఉంటుంది. కనుక అటువంటి ప్రశ్నల సంఖ్య స్వల్పంగానే ఉండక తప్పదు. ప్రతి ప్రశ్నకూ పది పదిహేను మార్కులు ఉంటాయి. ఒకవిద్యార్థి ఆ ప్రశ్నకు సరిగ్గా సమాధానం వ్రాయలేక పోతే అన్ని మార్కులు లేదా అందులో ఎక్కువ భాగం పోతాయి. ఇలాకాక అనేక ప్రశ్నలు ఉండి, వాటికి ఒకటి రెండు మార్కుల చొప్పున కేటాయిస్తే ఆ విద్యార్థి ఒకటి రెండు ప్రశ్నలు వ్రాయలేకపోతే అతనికి ఆ రెండు మూడు మార్కులే పోతాయి.

పరీక్షా పత్రాలలో విద్యార్థులు ప్రశ్నలు వారంతటవారే ఎంచుకొనే పద్ధతి మార్చాలని మరో సూచన. ప్రస్తుతపు పరీక్షా పత్రాలలో సామాన్యంగా అన్ని ప్రశ్నలకు మార్కులు సమానంగా వుంటాయి. వీటిలో మీకు ఇష్టమయిన ఐదింటికి సమాధానాలు వ్రాయండి అని వ్రాస్తారు. కాని వాస్తవానికి అన్ని ప్రశ్నలు ఒకేవిధంగా సమానంగా సులభంగాగానీ కష్టంగానీ ఉండవు. ఇలాంటి పరిస్థితులలో ప్రశ్నలు ఎన్నుకొనేపని వారికి విడిచి పెట్టడం న్యాయంకాదు. ఇలాగాక అన్నీ ప్రశ్నలు వ్రాసే అవకాశం కల్పించడంవల్ల విద్యార్థులు చదవటానికి అలవాటు పడతారు. పై పద్ధతికి ఇకముందు స్వస్తి చెప్పాలి. ఒక్కొక్క పాఠ్య విషయంపై ఒకేపద్ధతిలో ప్రశ్నలు ఇవ్వాలన్నది మరో సూచన అంటే ఆ పరీక్షా ఫలితానికి సంబంధించినంతవరకు అందరూ ఆమోదించే విధాన నిర్ణయం జరగాలి. ఇలా జరిగితే పరీక్షా పత్రాలు తయారుచేసే వారంతా ఒకే పద్ధతిలో ప్రశ్నలు ఇవ్వడానికీ, ఒకేవిధమయిన సమాధానాలు ఆశించడానికి వీలుకల్గుతుంది, అలాగే ఉత్తీర్ణులు కావడానికి లేదా ప్రథమ ద్వితీయ స్థానాలు సంపాదించడానికి విద్యార్థులు తెచ్చుకోవలసిన మార్కులు విషయంలో కూడా ఆ యా సమయాలకు అనుగుణంగా మార్పులు జరగాలని మరో సూచన. వివిధ పాఠ్య విషయాలలో సంపాదించే మార్కులు అన్నింటినీ దృష్టిలోకి తీసుకొని ఈ మార్పులు చెయ్యవలసి ఉంటుంది పూర్వం ఏదైనా పరీక్షలో ఒక స్థాయి కానువస్తే ఇక మళ్ళీ జన్మలో అది మార్చుకొనే వీలుఉండేది కాదు ఇప్పుడు అతను మళ్ళీ ఆ పరీక్షకు వెళ్ళి పూర్వం కంటె మంచి మార్కులు తెచ్చుకొని స్థాయిపెంచుకోడానికి అవకాశం కల్పించారు.

అలాగే అన్ని పరీక్షలూ ఒకేసారి ఉత్తీర్ణుడు కానక్కర్లేదు. ఒక్కొక్క పరీక్షలో ఉత్తీర్ణుడై చివరకు అన్ని పూర్తి అయినట్లు పొందవచ్చును. ఇందువల్ల విద్యార్థులకు ఎక్కువ ప్రోత్సాహం కలుగుతుంది. ఇలా పరీక్షలకు సంబంధించిన అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించి ఇంతవరకు వచ్చిన అన్ని సూచనలను గురించి చర్చలు సమాలోచనలు జరిపి విద్యార్థులకు ఎక్కువ ఉపకారం ఎక్కువ మేలు జరిగే విధంగా పరీక్షా సంస్కరణలు అమలులోకి తీసుకొని రావలసి ఉన్నది. అన్నింటి కంటె ముఖ్యంగా విద్యా ప్రమాణాలు పెంపొందింప చెయ్యవలసి ఉన్నది ఈ సంస్కరణలు ఒక వంక విద్యార్థులకు మేలు చేసేవిగానూ, మరొక వంక విద్యా ప్రమాణాలు బాగా పెంపొందింప చేసేవిగానూ ఉండాలి.

—'హితవాది' జాతీయ వారపత్రిక 15-1-1977 సౌజన్యంతో.




# 5 కోట్లఏళ్ళ తరువాత భూగోళం ఎలా వుంటుంది?

వేలు కాదు, లక్షలు కాదు... 5 కోట్ల ఏళ్ళ తరువాత భూగోళం ఎలా వుంటుంది? అన్న ప్రశ్న చాలా వింతగా అనిపిస్తుంది. ఊహకు అతీతం అని కూడా అనిపిస్తుంది. కానీ ఇదేమంత కష్టం కాదని ఇటీవల జరిగిన భూగర్భ పరిశోధన వల్ల తెలుస్తోంది. అసలు మనం పుట్టిపెరిగిన ఈ భూమి గురించి మనలో ఎంతమందికి తెలుసు?

భూమికి మూడు పొరలు వున్నాయి. పైపొరను క్రస్ట్ లేక పెంకు అంటారు. ఇది భూమి వ్యాసార్థంలో ఒక శాతం వుంటుంది. కాని, అన్ని చోట్లా ఇది ఒకే దళసరిగా వుండదు. ఖండాల దిగువన దీని దళసరి 35-45 కిలోమీటర్లు వుంటుంది. పర్వత ప్రాంతాల క్రింద 70 కిలోమీటర్లు కూడా వుండవచ్చు. సముద్రాల దిగువన 5-10 కిలోమీటర్లు వుంటుంది.

పై పెంకు భూగోళాన్నంతటినీ ఒక ఏకాండిగా కప్పి వుంటుంది. కానీ ఇది స్థిరంగా వుండదు. దీనిలో చలనంవుంది. కొన్ని చోట్ల యిది బద్దలవుతుంది. కొన్నిచోట్ల పడిపోతుంది. ఇతరచోట్ల ఆ పెంకులోని పొరలు ఒక దానినొకటి ఒరుసుకొని ఒకదానిపై ఒకటి ఎక్కుతాయి. ఈ గందరగోళానికంతకూ కారణం క్రస్ట్‌కి కోర్‌కి మధ్యవుండే 'మేంటిలే'.

దీనిమీద అనేక సిద్ధాంతాలు బయలుదేరాయి. ప్రపంచ శాస్త్రవేత్తలు అనేక వివరాలు యిచ్చారు. వీటి ప్రకారం యీ 'మేంటిలే' అన్న పదార్థం భూమిలోపల కదులుతుంది. ఆ కదలికలో క్రస్ట్‌కు చెందిన పొరల స్థానాలు గజి బిజి అవుతాయి. క్రస్ట్(పై పెంకు)లో తొమ్మిది పొరలు వున్నాయని కొంత మంది భూగర్భ శాస్త్రవేత్తలు అంటే మరి కొంత మంది 15 పొరలు వున్నాయంటారు.

ఈ పొరలు కదిలే వేగం, వాటిదిశను ప్రత్యేక యంత్ర పరికరాలద్వారా కనిపెట్టవచ్చు. వీటిఫలితాలనుబట్టి భూగోళం యొక్క భవిష్యత్‌ను ఊహించవచ్చు. మాటవరసకి భవిష్యత్ భౌగోళికపటం తయారు చేయబడితే, ప్రస్తుతంవున్న ఖండాలు, మహాసాగరాలు అందులో ఎక్కడ వున్నాయో కనిపెట్టడం మహాకష్టం అవుతుంది. ఊహించి చూద్దామా. ఆస్ట్రేలియా ఉత్తర దిశగా కదులుతుంది. న్యూగినియా, జావా, సుమిత్రా, మొదలయిన దీవులు ఆసియాలో ఆగ్నేయదిశ అంచున కనిపిస్తాయి. భారత ఉపఖండం ఉత్తరానికి జరుగుతూంది. హిమాలయాలు, టిబెట్, టియ్యాన్-షాన్, పామిర్లు మరింత ఎత్తుఅవుతాయి.

ప్రస్తుతం ఉత్తర అమెరికా, యూరప్‌ల మధ్య ఏడాదికి ఒకటి, రెండు సెంటీమీటర్లు చొప్పున దూరం ఎక్కువవుతోంది. 50 మిలియన్ సంవత్సరాల తరువాత అట్లాంటిక్ మహా సముద్రం వెడల్పు 500-1000 కిలోమీటర్లు ఎక్కువవుతుంది. దక్షిణ అమెరికా వాయువ్య దిశగా పయనించి, ఉత్తర అమెరికాకు చేరువవుతుంది. దిగువ కాలిఫోర్నియా ద్వీపకల్పం నెమ్మదిగా ఖండంనుంచి వేరయి, ఒకద్వీపంగా మారుతుంది

ఉత్తరదిశగా ఆఫ్రికా కదలడంవల్ల మధ్యధరా సముద్రం మరింత కుంచించుకు పోతుంది. 50 మిలియన్‌ల సంవత్సరాల తర్వాత ఆఫ్రికా తూర్పుప్రాంతం ఒక పెద్ద ద్వీపం అవుతుంది.

ఎర్ర సముద్రం, ఏడెన్ సింధు శాఖలు వెడల్పు అవుతున్నాయి. అట్లాంటిక్, హిందూ మహా సముద్రాలు మరింత పెద్దవవుతాయి. పసిఫిక్ మహా సముద్రం కొంచెం కుదించుకు పోతుంది.

కొన్ని ప్రదేశాల్లో సముద్రం కొన్ని భూభాగాల్ని జలమయం చేస్తుంది. మరికొన్ని చోట్ల వున్న చోటునుంచే నీరు తీసిపోతుంది. అట్లాంటిక్ మహా సాగర జలాలు పశ్చిమ యూరప్‌లో కొంతభాగాన్ని జలమయం చేయవచ్చు. ఆర్కిటిక్ సముద్రం ఆసియా యూరప్‌లోని తుండ్రా ప్రాంతాన్ని జలమయం చేస్తాయి. స్కాండినేవియాకు సముద్రం నుంచి మరి కొంత ప్రదేశం లభిస్తుంది.

భౌగోళిక స్వరూపం మారితే వాతావరణం కూడా మారుతుంది. 50 మిలియన్ ఏళ్ళ తరువాత భూవాతావరణం ఎలా వుంటుందో శాస్త్రవేత్తలు గ్రహించారు. భూగోళంలో ఉత్తర ప్రాంత వాతావరణం మందకొడిగా వుంటుంది. యావత్ ఉత్తర ధృవపు మంచు అంతా కరిగిపోతుంది. దక్షిణ ధృవంలో వాతావరణం వెచ్చగా వుంటుంది. మధ్యధరా సముద్రం కుదించుకు పోవడంవల్ల ప్రస్తుతం మధ్యధరా సముద్రం వున్న ప్రాంతంలో వాతావరణం సమశీతోష్ణంగా వుంటుంది. శీతాకాలం మరింత చల్లగా వేసవి మరింత వేడిగా వుంటుంది. యూరప్, తూర్పు ఆసియాలు తుపాను తాకిడికి నిలయం అవుతాయి. ఆస్ట్రేలియాలో వాతావరణం పొడి నుంచి తేమకు మారుతుంది. పసిఫిక్ ప్రాంతంలో తుపాన్‌ల సంఖ్య తగ్గిపోతుంది.

ఏదేమైనా యివన్నీ ఉజ్జాయింపు ఊహాగానాలే. వచ్చే ఒకటి రెండు వందల ఏళ్ళ తరువాత వాతావరణం ఎలా వుంటుందో దాదాపు ఖచ్చితంగా అంచనా వేయవచ్చు. ఇటీవలి ప్రయోగాలను బట్టి భూవాతావరణం అంతకంతకీ చల్లబడుతుంది. గత 20 సంవత్సరాల కాలంలో ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో నీటి ఉష్ణోగ్రత ఏటా సగటున 12 డిగ్రీల నుంచి 11.5 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు తగ్గిపోయింది. చూశారా! 5కోట్ల సంవత్సరాల తరువాత మనం ఇప్పుడు నివసిస్తున్న భూగోళంలో ఎన్ని మార్పులు వస్తాయో!!

# ప్రశ్నోత్తరాలు

**శ్రీ ఎమ్ ఏ సలాం, త్రోవగుంటు, ప్రకాశం జిల్లా.**

ప్రశ్న: శలవులుగా ప్రకటించబడని కొన్ని ముఖ్యమైన పండుగులకు సంవత్సరములో 5 రోజులు ఆప్షనల్ శలవులుగా కొంతమంది ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులు ప్రకటించ వచ్చునని నేను భావించుచున్నాను-మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాతో ఏకీభవించుటలేదు. నా అనుమానాన్ని నివృత్తి చేయండి?

జవాబు: మీభావన సరియైనది. ప్రభుత్వం ప్రకటించిన సాధారణ శలవులలో కొన్ని ముఖ్యమైన పండుగలు శలవులుగా ప్రకటించబడని ఉపాధ్యాయుల విషయములో వారి కోరికపై పాఠశాల ప్రధానోపాధ్యాయుకు క్యాలెండరు సంవత్సరములో, పాఠశాల మూయకుండానే, 5 రోజులు వారికి మాత్రమే అప్షను శలవులు ప్రకటించుటకు అధికారము కలిగియున్నది.

జి. ఓ. యం. యస్. నెం. 308 ఎడ్యుకేషన్ తేదీ 19-2-70లో 2(2) క్రిందనున్న "The heads of schools are permitted to declare up to a maximum of five optional holidays as holidays in a calendler year" అనియున్న ఆదేశముతోపాటు మొదటి పేరాలో "In Go H. S. No. 483 Edn dated 13? 1962, Government have ordered that all optioal holidays shall be treated as general holidays to the Educational Insti tutions in the state, besides the days declared as general holidays by government subject to the condition that it does not result in the reduction of number of working days prescribed in a year" అనియున్న ఆదేశమునుగూడ పరిశీలించండి.

**శ్రీ సయ్యద్ దస్తగిరిసాహెబ్, ఉలవపాడు, ప్రకాశంజిల్లా**

ప్రశ్న: ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, అటెండెన్సు రిజిష్టరులో నమోదుచేయవలసిన అధికార పూర్వకమైన వరుసక్రమ విధానము తెలియజేయండి.

జవాబు: అధికార పూర్వకమైన విధానముగా ఉత్తరువులున్నవో, లేవో తెలియదుగాని వాడుకలో, మొదట హెడ్ మాష్టరు, తదుపరి ఉన్నత తరగతుల గ్రేడ్ 1, గ్రేడ్ 2 గ్రాడ్యుయేటు టీచరు, 8వ తరగతినుండి 6వ తరగతివరకు బోధిస్తున్న సెకండరీ గ్రేడు ట్రయిండు టీచరు, హిందీయేతర భాషాపండితులు గ్రేడు 1 గ్రేడు 2, హిందీ పండితులు గ్రేడు 1, గ్రేడు 2 ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, గ్రేడు 1, గ్రేడు 2, డ్రాయింగు మాష్టర్లు, తదితరసబ్జక్టుల ఇనస్ట్రక్టర్లు గ్రేడు 1, గ్రేడు 2, అను వరుసక్రమములో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరు పట్టీలో నమోదు చేయబడుచున్నవి.

**శ్రీ టి. ఈశ్వర సింగ్-వరగంల్, వరంగల్ జిల్లా**

ప్రశ్న: అన్ని పరీక్షలలో ఉపాధ్యాయులు ప్రశ్నాపత్రములోని ప్రశ్నలకు 'అన్సరుకీ' మరియు 'మార్కులకీ' తయారుచేయుట అవసరమా? వీటి ప్రయోజనములను అనగా లాభనష్టములను తెలుపగలరు.

జవాబు: అవసరమే. నష్టములేదు. వెంటనే సరియైన జవాబులను గుర్తించి, సరియైన మార్కులను వేయుటకు తోడ్పడగలవు గదా!

**శ్రీ కె. సత్యనారాయణ, బి. ఏ. బి. యిడి ఖమ్మం**

ప్రశ్న: నేను కరీంనగర్ జిల్లా పరిషత్ సెలక్షనుకమిటీ చేత బి. యిడి. అసిస్టెంటుగా సెలెక్టుచేయబడి, ఆ జిల్లాలో తే 7-10-68 నుండి 4-8-70 వరకు పనిచేసితిని. తరువాత నాకోరికపై కరీంనగర్ జిల్లా పరిషత్ నుండి ఖమ్మం జిల్లా పరిషత్తునకు ఎటువంటి షరతులు లేకుండగనే బదిలీచేసినారు. తే 5-8-70 న ఖమ్మం జిల్లా పరిషత్తు హైస్కూలులో చేరి పని చేయుచున్నాను. ఖమ్మం జిల్లా పరిషత్తు 'బి.యిడి. సీనియారిటీ లిస్టులో' కరీంనగర్ జిల్లాలోని సర్వీసు లెక్కకు రాకుండా వదలివేసి, ఖమ్మం జిల్లాలో ప్రవేశించిన తే 5-8-70 మాత్రమే నమోదుచేసి అప్పటినుండి మాత్రమే నా సీనియారిటీని లెక్కించుచున్నారు. ఇది అన్యాయముగాదా? పరిష్కారమార్గం చెప్పండి.

జవాబు: అన్యాయమే. మీకు వర్తింపజేయగూడని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సంఘం, జిల్లా పరిషత్తుల మినిస్టీరియల్స్ 7 (బి) క్రిందనున్న నోటులోని 5 వ సూత్రములోని ఆదేశాలను మీకు అనుచితంగా వర్తింపజేయుట వలన మీకే అన్యాయము జరిగినది. ఈ రూల్సునకు జి.ఒ.యం.యస్. నెం. 383 పంచాయితీరాజ్ తే 16-10-73 ద్వారా జారీచేయబడిన సందర్భంలో అమలులోనికి ఆ తేదీ నుండి వచ్చిన ఈ సూత్రమును అంతకుముందు కాలంలో అనగా తే 4-8-70 న జరిగిన మీ ట్రాన్స్‌ఫరునకు వర్తింపజేసి, మీ సీనియారిటిని తగ్గించడం ఉచితముగా లేదు. ఈ పాయింటుతో ఖమ్మం జిల్లా పరిషత్తు స్పెషలాఫీసరుగారికి అభ్యంతర పిటీషను పంపి న్యాయమును పొందండి-న్యాయము జరిగనప్పుడు లీగల్‌గా ప్రొసీడై న్యాయం పొందుటకు ప్రయత్నించండి. ఆ సూత్రములో "The seniority of a person who is transfered at his own request from one panchayat samithi or Zilla parishad to another panchayat samithi or zilla parishad out side the district shall be fined in the latter panchayat samithi or Zilla parishad with reference to the date of his fist apointment in that panchayatsamithi or Zilla parishad" అనియున్న ఆదేశమును పరిశీలించండి.

**శ్రీ పి. వెంకటేశ్వర్లు కావలి-నెల్లూరు జిల్లా:**

ప్రశ్న: పర్మిషన్‌లేకుండా బలమైన కారణాలున్నప్పుడు ఎంతసేపు లేటుగా రావచ్చును? నెలలో ఎన్ని లేట్లు అంగీకరించబడును? ఇందుకు సంబంధించిన వివరములు తెలియజేయండి.

జవాబు:- బలమైన కారణములమీద సుమారు ఒక గంటకాలం వరకును లేటును అంగీకరించుటకు అవకాశముంది. జి. ఓ. యం. యస్. నెం. 334 జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టు

మెంటు (సర్వీసెస్ సి) తే 14-4-67 లో "A-member of the staff be permitted to attend office late for valid reasons, three times in a month provided the period of absence doesnot exceed one hour including the grace-time of tenmonths" అనియును "for every three subsequent occasion of the late attendance or less during the month one day's casual leave will be deducted from casual leave account" అనియును "The deduction shall be made from time to time during the calender year for the late attendance with out permission" అనియును యున్న ఆదేశమును పరిశీలించండి.

**శ్రీ రంగా సుబ్రమణ్యశాస్త్రి, పుసులూరు, గుంటూరు జిల్లా**

ప్రశ్న ; నేను జిల్లా పరిషత్తు సర్వీసులో చేరడానికి ముందు, ఒక సంవత్సరం కమిటీ స్కూలు సర్వీసుయున్నది. మధ్యలో నాలుగు నెలలు ఖాళీయున్నది. ఆ సర్వీసు కలవాలంటే నేనేమి చేయాలి? వివరించండి.

జవాబు: జి ఓ. యమ్. యస్. నెం 3372 ఎడ్యుకేషన్ తే. 31-10-61 లోని ఆదేశముల మేరకు, అన్ని మేనేజిమెంట్ల క్రిందనున్న క్వాలిఫైడ్ సర్వీసు, పెన్షను లెక్కించుటకు ఉపయోగపడుతుంది. ఈ స్థితిలో మీ జిల్లా పరిషత్ సర్వీసునకు కమిటీస్కూలు సర్వీసును కలుపుటకు బ్రేకును కండోన్ చేయించుకొనుటకు, మీ జిల్లా విద్యాశాఖాధికారికి దరఖాస్తు పంపి కండోన్ మంజూరుపొందండి. బ్రేకును కండోను చేయుటను గురించి 1976 సెప్టెంబరు నెల ఐక్య ఉపాధ్యాయ 30 వ పేజీలో ప్రకటించిన నెం. 4611 బి/1542/పెన్షను- స్పెషల్ సెల్ 11-76 తే 16-7-1976 నాటి లెటరులోని ఆదేశములను పరిశీలించండి.

ప్రశ్న : నా యస్. ఆర్.లో నా పుట్టిన తేదీ ఒక సంవత్సరం తక్కువ పడింది. తర్వాత తెలుసుకొని బర్త్‌రిజిస్ట్రారు గారి ఎబ్‌స్ట్రాక్టు, రు. 2 ల స్టాంపు, నా అప్లికేషన్‌తో జతపర్చి పుట్టిన తేదీ కరెక్షను కొరకు జిల్లా విద్యా శాఖాధికారిగారికి పంపాను. వారు హైద్రాబాద్‌లోని స్కూలు ఎడ్యుకేషను డైరెక్టరుగారికి పంపారు. ఉద్యోగంలోచేరిన 5 సంవత్సరముల లోపలనే అప్లయిచేసుకోవాలని, ఇప్పుడు అంగీకరించబడదని త్రిప్పిపంపినారు. నాకు సంవత్సర కాలం పనిచేసే అవకాశమున్నదా? ఉంటేయేమి చేయాలి? పరిష్కారమార్గం చెప్పండి.

జవాబు : మీరు ఆచరించినదే పరిష్కారమార్గం అయినప్పటికిని స్కూలు ఎడ్యుకేషన్ డైరెక్టరుగారు ప్రొసీజరును జూసి మీ దరఖాస్తును త్రిప్పివేసినారు. మీ జిల్లా శాఖ దృష్టికి మీ సమస్యను తీసుకొని వెళ్ళండి.

**శ్రీ పి. జీవరత్నం, సొలస, గుంటూరు జిల్లా**

ప్రశ్న : పుట్టినతేది యిప్పుడు మార్చుకొనవచ్చునా?

జవాబు : సర్వీసులో చేరిన 5 సం॥ లోపుననే పుట్టినతేదీ మార్పును దరఖాస్తు చేయాలి. ప్రత్యేక కారణం ఉంటే ప్రభుత్వం ఎప్పుడైనా పరిశీలించి ఆమోదించవచ్చును. మరొకసారి ప్రభుత్వానికి దరఖాస్తుచేసి, ఉన్నతాధికారులను సంఘ సహకారంతో సంప్రదించండి.

## ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నియామకము – కొన్ని సూచనలు

**శ్రీ కె. కె. అవధానులు ఎమ్ ఏ బి యిడి**

ప్రస్తుతము అమలులోనున్న ప్రభుత్వ నిబంధనల ననుసరించి 7 సంవత్సరములు సర్వీసు పూర్తిచేసి హెడ్మాస్టర్ల అకౌంటుటెస్టు పాసైన బి. యి. డి ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుల నియామకపు పట్టీలో (ప్యానల్) చేరుస్తున్నారు. ప్రధానోపాధ్యాయులుగా నియమితులగు ఉపాధ్యాయులు ప్రధానంగా రెండురకాలకు చెందిన వారుంటారు.

1. కళాశాలలో పట్టభద్రులై బి. యి. డి. పరీక్షలో కృతార్థులైన వారు. 2. సెకండరీగ్రేడు ఉపాధ్యాయులుగాను, భాషాపండితులుగాను పనిచేయుచు ప్రయివేటుగా చదువుకొని బి.యి డి. ఉపాధ్యాయులుగా నియమితులైన వారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నియామకములో రెండవ తరగతికి చెందిన ఉపాధ్యాయులకు న్యాయము జరుగుటలేదు. వారు బి. యి. డి. ఉపాధ్యాయులుగా పనిచేసిన సర్వీసు మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడుతున్నది. దిగువ కేడరులోని సర్వీసు ఎంతమాత్రము లెక్కలోనికి తీసుకొనబడుటలేదు. అదియునుగాక ఒకఉపాధ్యాయుడు హెడ్మాస్టర్ల అకౌంటుటెస్టు 10 సం॥ క్రితం పాసైనప్పటికి ఈ సంవత్సరమే సదరు టెస్టు పాసైన మరొక సీనియరు ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడుగా నియమింపబడుతున్నాడు. ఉపాధ్యాయులందరకు తగిన న్యాయము జరుగుటకు ప్రధానోపాధ్యాయుల నియామక పట్టిక తయారు చేయునపుడు ఈ దిగువ సూచనలు పాటిస్తే న్యాయం జరుగుతుంది.

1. ప్రయివేటుగా చదివి విద్యార్హతలు వృద్ధిచేసుకొన్న ఉపాధ్యాయుల బి.యి.డి. సర్వీసునకు క్రింది కేడరులోని సర్వీసులో కనీసము సగము చేర్చవలెను.
2. అకౌంటుటెస్టు ముందుగా పాసైన ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఈయవలెను.
3. ఒకసారి తయారు చేయబడి అనుమతింపబడిన పట్టిక నందలి అభ్యర్థులందరు నియమితులగువరకు తిరిగి ప్రధానోపాధ్యాయుల నియామకపు పట్టిక తయారుచేయకుండుట.
4. కళాశాలలో చదివి పట్టభద్రులైన బి యి. డి. ఉపాధ్యాయులను, ప్రయివేటుగా చదివి విద్యార్హతలు సంపాదించిన ఉపాధ్యాయులను 1 : 1 నిష్పత్తిలో ప్రధానోపాధ్యాయులుగా నియమించుట.

పై విషయమును సానుభూతితో పరిశీలించి తగిన నిర్ణయముజేసి ఉపాధ్యాయులకు న్యాయము కలిగించి తగు ప్రోత్సాహమునీయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నాను. ఉపాధ్యాయ ప్రతినిధులుకూడ ఇతోధికకృషి చేయవలసినదిగా కోరుచున్నాను.

---

**శ్రీ అన్నపరెడ్డి రాఘవరావు, అవనిగడ్డ-కృష్ణాజిల్లా**

ప్రశ్న : నేను 16 సం॥ వి.డి ఓ.గా పనిచేసి రాజీనామా చేసి 15-4-77 నుండి బి.ఇడి. టీచరుగా మేనేజిమెంటులో చేరినాను. నాకు వేసవి శలవుల జీతం వస్తుందా? జవాబు : రాదు.



# బలహీన వర్గాల విద్యార్థులకు జి. వోలు

సేకరణ: శ్రీ ఎన్. వి. బసవయ్య.

హరిజనులు (షెడ్యూల్ కులాలు), గిరిజనులు(షెడ్యూల్ ట్రైబ్స్), వెనుకబడినతరగతులు (బాక్‌వర్డుక్లాసెస్) విద్యార్థులకు ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు కలుగజేసింది. ఆ జి. ఓ. లను అమలు పరచడంలో పాఠశాలలలో కొన్ని పొర బాట్లు జరుగుచున్నాయ్. అందువల్ల ఆ విధంగా జరుగకుండా చూడడానికై కొన్ని జి. ఓ. లను వివరిస్తున్నాం.

**1. కులం సర్టిఫికెట్టు:** లోగడ కులం (కేస్ట్) సర్టిఫికెట్టు యివ్వాలంటే రెవిన్యూ ఆఫీసర్లకే అధికారం ఉండేది. బలహీనవర్గాలు ఆఫీసుచుట్టూ తిరగడం బాధాకరంగా వున్నది. ప్రస్తుతం ప్రభుత్వం ఈ యిబ్బందిని గమనించి ఈ జి ఓ. ను యిచ్చింది.

సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్‌గారి ఆర్డరు-

ఉద్యోగవసతి, సాంఘిక సంక్షేమశాఖ జి. వో మిస్ నెం. 880 తేదీ 17-10-75 ప్రకారం- 'ప్రభుత్వ సర్వీసులోని నియామకము, విద్యాసంస్థలు, హాస్టళ్ళలో ప్రవేశము, స్కాలర్ షిప్పులుమంజూరు, షెడ్యూలు కులముల, గిరిజనుల, వెనుకబడిన తరగతులవారు అర్హులైన ఇతర సదుపాయాలకు సంబంధించి, ఈ కులాలవారికి 'కుల' ధ్రువపత్రములను జారీ చేయుటకు మునిసిపాలిటీల్లోనూ, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లోనూ ఉన్న గెజిటెడ్ ఉద్యోగులతో సహా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రింద గల గెజిటెడ్ ఉద్యోగులందరికి అధికార మివ్వబడినది.

కాన ఏ గెజిటెడ్ ఆఫీసరు అయినా సర్టిఫై చేయవచ్చు.

**2. ఆదాయ సర్టిఫికెట్టు:** బలహీన వర్గాల విద్యార్థులకు పాఠశాలలలో స్పెషల్ ఫీజులు వసూలు చేయరాదు. వారివల్లవచ్చే నష్టమును ప్రభుత్వం భరిస్తుంది. ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆదాయ సర్టిఫికెట్లను పాఠశాలలలో యివ్వాలి. ఆ సర్టిఫికెట్లపై తహశీలుదారు సంతకం వుండాలని లోగడ నిబంధన వుండేది. ప్రస్తుతం ఆ నిబంధనలేదు.

సోషల్ వెల్‌ఫేర్ (ఇ) డిపార్టుమెంటు జి. వో. యం. యస్. నెం. 8. తేదీ 10-1-1977 ప్రకారం-షెడ్యూలు తరగతులు, షెడ్యూల్ ట్రైబ్స్, వెనుకబడిన తరగతుల విద్యార్థులను వివిధ పాఠశాలలు, హాస్టళ్ళలో చేర్చుకొనుటకుగాను వారి తల్లిదండ్రులు నిర్ణీత ఫారంలో తమ ఆదాయమును వ్రాసి యిచ్చిన ధ్రువపత్రమునే సరియైనదిగా అంగీకరించవలెను.

ఆ ఆదాయ సర్టిఫికెట్టుపై ఏ ఇతర ఆఫీసరు సంతకమూ అక్కరలేదు.

సోషల్ వెల్‌ఫేర్‌శాఖ జి. వో. యమ్.యస్. నెం. 125 తేదీ 15-4-1977 ప్రకారం వెనుకబడిన తరగతులవారిఆదాయం పరిమితిని 3600నుండి 6000 వరకు పెంచిరి. (షెడ్యూల్ కాస్టు, ట్రైబ్స్, బాక్‌వర్డ్ క్లాసులు, హరిజన క్రిస్టియన్లుకు చెందుతుంది.)

**3. ఐ.టి.ఐ. విద్యార్థులకు స్టయిపెండు:** జి.ఓ.యం.యస్. నెం 220. తేదీ. 31-12-1976. సాంఘిక సంక్షేమశాఖ. (ఇ) డిపార్టుమెంటు ఆర్డరు ప్రకారం-షెడ్యూల్ కాస్టు విద్యార్థులకు లోగడ ఇచ్చే 45-00 లను నెల 1కి 75-00 చొప్పున పెంచిరి.

**4. విద్యార్థుల హాస్టలు చార్జీ:** హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు హాస్టలులో విద్యార్థి 1కి నెలకు 40-00 ఇచ్చేడివారు, 1-1-77 నుండి నెల1కి 50-00 చొప్పున ఇచ్చుటకు సోషల్ వెల్‌ఫేర్ వారి జి.ఓ.యం.యస్. నెం. 221, 31-12-76 లో అంగీకరించబడినది.

**5. ముసలివారి పెన్షన్:** లోగడ నుండి ముసలివారికిచ్చే పెనషన్‌ను 1-1-77 నుండి నెల 1కి 5-00 పెంచిరి. హైదరాబాద్‌లో 25 నుండి 30-00 గనూ, పెద్ద పట్టణాలలో 20 నుండి 25-00 గనూ, చిన్నపట్టణాలు, గ్రామాలలోని వారికి 15 నుండి 20 గను పెంచిరి. (జి.ఓ.యం.యస్. నెం. 210 తేదీ. 23-12-76).

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారు ఈ పెన్షన్‌ను శాంక్షన్ చేయడానికి అర్హులు.

**6. రాత్రి పాఠశాలలు:** 6 నుండి 11 సం॥ల విద్యార్థులకు రాత్రి లేక సాయంకాలపుపాఠశాలలను ప్రతిజిల్లాలోనూ ఒక పంచాయితీ సమితిలో ప్రయోగాత్మకంగా 76 - 77 లో ప్రారంభించుచూ, విద్యాశాఖ మెమో. నెం. 3005/టి 1/76-1 ఎడ్యుకేషన్ 29-7-76 లో ఆర్డరు జారీ చేసిరి. దీని ప్రకారం కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు గల పాఠశాలలు ఎంచుకొని ఆ గ్రామాల్లో ఈ స్కీము ప్రవేశపెట్టుదురు. ఈరాత్రి పాఠశాల ఆ పాఠశాలలోని ఒక ఉపాధ్యాయునిచే అదే బిల్డింగులో నడుపబడును. అదనపు జీతముగానీ, ఖర్చుగానీ వుండరాదు. ప్రతిరోజూ 3 గం॥ల పనికి తగ్గకుండా సా. 5గం. నుండి 8గం. వరకు వుండాలి. 220 పని దినాలుండాలి.

దీని విషయంలో ఆ ఉపాధ్యాయునిపై అదనపు భారం వేయడం అన్యాయం.

**7. పాఠశాలల శలవులు:** వెనుకబడిన తరగతుల వారు పాఠశాలలకు ఎక్కువగా హాజరగుటకు వీలగు విధంగా ఆయా ప్రదేశాలను బట్టి ప్రాథమిక పాఠశాలల సెలవులను, పనిగంటలను నిర్ణయించుటకు జిల్లా విద్యాశాఖాధికారులకు అధికారమిచ్చిరి.( మెమో. నెం. 3006/టి 1/76-1. ఎడ్యుకేషన్ తేదీ. 28-7-1976 )

# మనమూ-మన ఆరోగ్యం

డాక్టర్ రామారావు, ప్రజావైద్యశాల, విజయవాడ-2

## కుటుంబనియంత్రణం

(గత సంచిక తరువాయి)

ఇక సంతాననిరోధకమార్గాలను గురించితెలుసుకుందాం;

**1. సంయోగ నిరోధము:** ఇది నిగ్రహానికి సంబంధించిన విషయం. స్త్రీ పురుషులు సంయోగం చేయకుండా ఉంటే పిల్లలు పుట్టరుగదా! కాని యిది సామాన్యులకుసాధ్యం గాని విధానం.

**2. లయ విధానం :** స్త్రీ గర్భధారణ చేయగల సమయంలో కలవకుండా ఉండటమే ఈ విధానం. ప్రతి 28 రోజులకు ఋతుమతి అయ్యే స్త్రీలలో అండం 12 నుండి 16 రోజుల మధ్య వెలువడుతుంది. తరువాత రెండు రోజులకు అది ఫలదీకరణ శక్తిని కలిగివుంటుంది. పురుషునిచే విడువబడిన శుక్ర కణాలు మూడు రోజుల వరకు ఫలదీకరణ శక్తి కల్గి ఉంటాయి. అందువల్ల ఋతుక్రమంలో 9 వ రోజు నుండి 18 వ రోజువరకు స్త్రీ గర్భధారణకు అనుకూలమయిన దినాలు. కాన ఆ కాలంలో సంయోగం లేకుండావుంటే గర్భాన్ని నిరోధించవచ్చు. చాలా మంది స్త్రీలలో ఋతుక్రమం ఖచ్చితంగా ఉండక మారుతూ ఉంటుంది. అంటే త్వరగా రావటం, అలస్యంగా రావడం జరుగుతుంది. అలాంటప్పుడు గర్భధారణకు వీలయిన దినాలేవో లెక్కించడం సాధ్యంగాదు. అందువల్లే ఈ పద్ధతి పూర్తిగా ఆధారపడినది కాదు.

**3. ఫలదీకరణ నిరోధం :** పురుషాంగం నుండి విడుదలయ్యే శుక్ర కణాలు స్త్రీ గర్భసంచిని చేరి ఫలదీకరణ చేయకుండా నిరోధించటమే ఈ విధాన లక్ష్యం. దీనికి వివిధ పద్ధతు లనుసరిస్తున్నారు.

**(అ) 'కాండూమ్'** అని పిలువబడే ఒక పలుచని రబ్బరు తిత్తిని సంయోగానికి ముందు పురుషాంగానికి తొడుగుతారు. దీనివల్ల రతిసౌఖ్యంలో చెప్పుకోదగ్గ తేడాఉండదు. రతి క్రమంలో ఒక్కోసారి ఈ రబ్బర్‌తిత్తి పగిలిపోవచ్చు. అందువల్ల కొందరికి ఈ పద్ధతి విఫలం కావచ్చు. ఇతరులకు కన్పించకుండా వాటిని దాయటం ఉమ్మడి కుటుంబాలలో వారికి పెద్ద సమస్య అవుతుంది.

**(ఆ) దయాఫ్రమ్ :** ఇది స్త్రీలు ఉపయోగించే పల్చని రబ్బరుతో చేసిన సాధనం. దీనిని స్త్రీ జననాంగంలో గర్భసంచి ముఖద్వారానికి అడ్డుగా ఉంచాలి. డయాఫ్రమ్ ఉపయోగించాలంటే స్త్రీలకు కొంత అలవాటు అవసరం.

**(ఇ) కేప్ :** ఇది గట్టి రబ్బరుతో చేసిన సాధనం. దీనిని కూడా గర్భసంచి ముఖద్వారానికి అడ్డుగా అమర్చాల్సి ఉంటుంది.

— పై రెండూ కూడా శుక్రసంహారకమందులతో కలసి వాడటం అవసరం. లేనిచో చాలాసందర్భాలలో ఈ సాధనాలు విఫలమవుతున్నాయి.

**శుక్రసంహారక ఔషధాలు :** శుక్రకణాలను సంహరించగల రసాయనిక పదార్థాలు జెల్లీ క్రీమ్, నురుగు మాత్రలు, పెసరీల రూపంలో దొరుకుతాయి. వీటిని సంయోగానికి ముందు స్త్రీ జననాంగంలో వుంచాలి. ఈ పద్ధతికూడా అంతగా ఆధారపడదగినదికాదు. నూటికి 30 కేసులు ఇవివిఫల మౌతున్నాయి.

**డూషింగ్ :** సంయోగానంతరం శుక్రసంహారక పదార్థాలలో కలిపిన నీటితో స్త్రీ జననాంగాన్ని డూష్ చేయటం మరోవిధానం. ఇది రతి కలిగిన వెంటనే జరగాలి. అలస్యమైతే శుక్రకణాలు గర్భసంచిని చేరుకుంటాయి. ఒక్కొక్కప్పుడు శుక్రకణాలు గర్భసంచిముఖద్వారంవద్దే విసర్జింపబడవచ్చు. అప్పుడూ ఈ విధానంవల్ల ఉపయోగం శూన్యం. ఏవో కొన్నిఅత్యవసర సమయాల్లోమినహా ఈ పద్ధతి రొటీన్‌గా ఉపయోగించేందుకు పనికిరాదు.

**క్లోరో మెడిసన్:** ఈ మెడిసన్ వాడటం వల్ల గర్భసంచి ముఖద్వారంలో ఉన్న జిగురు పదార్థంలో కొన్ని మార్పులు వస్తాయి. అందువల్ల ఈ జిగురు పదార్థం దగ్గరకు వచ్చిన శుక్రకణాల చలనశక్తి నశిస్తుంది. ఈ విధంగా అవిగర్భసంచిని చేరకుండా నిరోధింపబడతాయి.

—ఈమందులు ఎక్కువ వాడటం వల్ల ఋతుస్రావం క్రమంగా రాకపోవటం, నెలకుమధ్యలో రక్తస్రావం జరగటం సంభవించవచ్చు.

**(ఈ) పిండనిక్షేపనిరోధం:** గర్భసంచిలో కొన్ని సాధనాలను ఉంచటంద్వారా గర్భధారణ జరగకుండానిరోధింపవచ్చు.

**1. లూప్ :** ఇది సిరంజిలాంటి సాధనం. దీనిని గర్భసంచిలోకి ఎక్కిస్తారు. ఋతుస్రావం జరిగిన తర్వాత మొదటి వారంలో ఈ లూప్ అమర్చటం మంచిది. లూప్ అమర్చిన తర్వాత కొంతమందికి కడుపునొప్పి రావచ్చు ఈ నొప్పి సామాన్యంగా Analgene మాత్రలు వాడటంవల్ల తగ్గిపోతుంది. కొద్దిమందిలోమాత్రం కడుపునొప్పి, రక్తస్రావం, తెలుపురావటంలాంటి అవాంఛనీయ పరిణామాలు సంభవించవచ్చు. అలాంటప్పుడు లూప్ తీసి వేసి మరోపద్ధతి అనుసరించటం అవసరం. లూప్ పెట్టించుకున్న వారిలో నూటికి 25 మందికి ఇలా తీసివేయాల్సిన అవసరం ఏర్పడుతున్నది.

పొత్తికడుపు జబ్బులున్నవారికి, బయట ఉన్నప్పుడల్లా కడుపునొప్పి వచ్చేవారికి,ఋతుస్రావం ఎక్కువగా జరిగేవారికి, ఎక్కువరోజులు గడిచేవారికి, యీ లూపులు అమర్చరాదు

**అండోత్పత్తి నివారణ:** కొన్ని మందులు వాడటం ద్వారా స్త్రీలలో అండోత్పత్తి జరగకుండా నివారించ వచ్చు.

ఇవే గర్భ నివారణ మాత్రలుగా ప్రచారం పొందాయి. ఈ మాత్రలలో 'ఈస్ట్రోజన్' 'ప్రొజెస్టెరోన్' అనే రెండు హార్మోనులుంటాయి. ఇవి పేకెట్లలో లభిస్తాయి. ఒక్కొ దానిలో 21 మాత్రలుంటాయి. రక్తస్రావం ప్రారంభమైన మొదటి రోజు ఋతు క్రమంలో మొదటిరోజుగా లెక్కిస్తే 5రోజుల నుండి ఈ మాత్రలు వాడటం ప్రారంభిస్తే 26వ రోజుకు అయిపోతాయి. రెండు రోజుల తర్వాత రక్త స్రావం ప్రారంభమవుతుంది. రక్త స్రావం జరిగినా జరక్కపోయినా మాత్రలు ఆపివేసిన 7రోజుల తర్వాత మళ్ళీ క్రొత్త పేకెట్టు ప్రారంభించాలి. మాత్రలలో 'ఈస్ట్రోజన్' ఎక్కువైనప్పుడు కొద్దిమందిలో మాసాంతంలో రక్తస్రావం జరక్కపోవచ్చు. అలాగే అది తక్కువైనప్పుడు నెలమధ్యలో ఎఱుపు కనిపించుటగానీ రక్తస్రావం జరగడం గానీ సంభవిస్తుంది, కొద్దిగా ఎఱుపు కనిపిస్తే మాత్రలనుఅలాగే కంటిన్యూ చేయవచ్చు. రక్తస్రావం జరిగితేమాత్రం ఆకోర్సు ఆపివేసి 5రోజులతర్వాత మళ్ళీకోర్సుప్రారంభించాలి. మధ్యలో రక్తస్రావం జరక్కుండా నివారించేందుకు 'ఈస్ట్రోజన్' మోతాదు కొంచెం హెచ్చుగాగల మాత్రలువాడాలి. ఏమైనా 50 మైక్రోగ్రాముల కంటే హెచ్చు మోతాదులో ఉన్న ఈస్ట్రోజన్ మాత్రలు వాడరాదు.

కుటుంబ నియంత్రణ పద్ధతులన్నిట్లో ఈ పద్ధతే ఎక్కువ శక్తివంతమైనది. వెయ్యికేసుల్లో ఒక కేసుమాత్రమే ఈ పద్ధతి విఫలమయినట్లు తెలుస్తున్నది. అయితే ఈ మాత్రల ఖరీదు హెచ్చు. అందువల్ల బీదవారికి ఈ పద్ధతి అందుబాటులోలేదనే చెప్పాలి.

**సూచనలు :** కోర్సు మధ్యలో ఎప్పుడైనా ఒకమాత్ర వేసుకోవటం మర్చిపోతే మరునాడు రెండుమాత్రలు వాడాలి. నెలలో మూడు మాత్రలు వేసుకోవటం మర్చిపోతే ఇక ఆ నెలకు ఈ పద్ధతి ఉపకరించదు. వేరేపద్ధతులు అనుసరించాలి.

కొందరిలో ఈ మాత్రలు సరిపడక తేమలటం, వాంతులవటం చూస్తాము. మరికొందరికి తలనొప్పి, కాళ్ళనొప్పులు, చిరాకు, నీరసం రావచ్చు. ఇలాంటి సందర్భాలలో మాత్రలు వాడటం మానివేయటం మంచిది.

ఈ మాత్రలువాడే కొంతమందిలో వాంఛ పెరగటం గానీ, తగ్గటంగానీ సంభవం. వేరేకంపెనీ మాత్రలు వాడటం ద్వారా దానిని సవరించవచ్చు.

ఎక్కువ కాలం మాత్రలు వాడిన వారిలో మరికొన్ని అవలక్షణాలు కానరావచ్చు.

1. 'మోనిలియలో ఇన్ఫెక్షన్' రావడంవల్ల తెలుపు అవవచ్చును. 2. పాలిండ్లు పెరగడం, శరీరం లావుకావడం తరచు కనిపిస్తుంది. 3. రక్త నాళాలలో నెత్తురు గడ్డకట్టుటంవల్ల వచ్చే జబ్బులు ఈ మాత్రలు వాడే వారిలో హెచ్చుకనిపిస్తున్నాయి.

ఈ మాత్రలు వాడటం వల్ల కలిగే ప్రమాదాలు చాలా అరుదుగా కన్పిస్తున్నాయి గనుక వాటిని వాడటం మంచిదని నా అభిప్రాయం.

-పై పద్ధతులన్నీ కొంతకాలం పిల్లలువద్దనుకొనే వారికి, ఇంట్లో బాగులేకో, వంట్లో బాగులేకో, కాన్పుకు కాన్పుకు మధ్య ఎక్కువ తేడా కావాలనుకొనే వారికి ఉపకరిస్తాయి. ఇద్దరు ముగ్గురు పిల్లలుండి, వాళ్ళు చాలనుకొనే వారికి శస్త్ర చికిత్స ఉత్తమోత్తమ పద్ధతి.

మనదేశంలో శిశు మరణాల సంఖ్య హెచ్చుగా ఉండటం వల్ల చివరి శిశువుకు 3, 4 సం॥ల వయస్సు వచ్చేవరకు శస్త్ర చికిత్స వాయిదా వేయాలనుకుంటారు కొందరు. ఇది సమర్థనీయమైన భావమే.

**ఆపరేషన్లు :** పిల్లలు కలక్కుండా చేయించుకొనే ఆపరేషన్ను 'స్టెరిలైజేషన్' అంటారు. ఈ ఆపరేషను స్త్రీలు పురుషులు కూడా చేయించుకోవచ్చు. స్త్రీలకంటె పురుషులకు ఆపరేషన్ చేయటం సులభం.

**ట్యూబెక్టమీ :** స్త్రీలకుచేసే ఆపరేషన్ను 'ట్యూబెక్టమీ' అంటారు. ఓవరీనుండి గర్భసంచిలోనికి అండాన్ని చేరవేసే ఫెలోపియన్ ట్యూబును కత్తిరించి కొసలు ముడివేయటమే ఈ ఆపరేషన్. దీనివల్ల లావుఔతారనీ, వేరేజబ్బులు వస్తాయనీ తర్వాత పనులు చేసుకోవటం కష్టమనీ కొన్ని అపోహలున్నాయి. అవి అపోహలేగాని సత్యాలుగావు.

**వేసెక్టమీ :** పురుషులకుచేసేఆపరేషన్ని 'వేసెక్టమీ' అంటారు. బీజాలనుండి శుక్రకణాలను మోసుకువచ్చే నాళాన్ని 'వేస్' అంటారు. ఈ నాళాన్ని కత్తిరించి కొసలు ముడివేయటమే ఈ ఆపరేషన్.

ఈ ఆపరేషన్ తర్వాత సంభోగశక్తి తగ్గుతుందనీ, బలహీనత వస్తుందనీ, బరువుపనులు చేయగూడదనీ కొన్ని అనుమానాలున్నాయి. ఇవన్నీ అర్థరహితమైనవి. ఇవి అనుమానాలే గాని యధార్థాలుగావు.

ఈ ఆపరేషను చేయించుకొన్న చాలామంది ఎలాంటి కాంప్లికేషన్లు లేకుండా సుఖంగానే ఉంటున్నారు. ఆపరేషన్ చేయించుకొన్నాక ఏమివచ్చినా దానివల్లేననటం కొందరికి పరిపాటి. వారిని పరిశీలిస్తే వారిబాధకు ఆపరేషన్ కారణంగాదని, మరో కారణమేదో ఉన్నదని తెలుస్తుంది.

అందువల్లే ఉన్నపిల్లలు చాలనుకొనే వాళ్ళు ఆపరేషన్ చేయించుకోవటం ఉత్తమమైనపని.

---

(12 వ పేజీ తరువాయి)

ప్రశ్న : ఒక సంవత్సరం బి.ఇడి. సర్వీసు తర్వాత నా స్వంత ఖర్చులపై యం. ఇడి. చదువు కొనుటకై వెళ్ళినచో శలవు పెట్టవచ్చునా? సర్వీసు ఏమవుతుంది?

జవాబు : జీతనష్టము మీదగాని, ఎక్స్ట్రార్డినరీ లీవుగగాని శలవు మంజూరు చేయించు కొనవచ్చును. సర్వీసుకు భంగం కలుగదు కాని జీతం రాదు.

---


## ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

| | |
|---|---|
| కవరు పేజీ | రు. 300-000 |
| 2, 3 కవరు పేజీలు (ఒక్కొక్కటి) | రు. 250-00 |
| లోపలి పూర్తి పేజీ | రు. 200-00 |
| లోపలి (అర) ½ పేజీ | రు. 100-00 |
| లోపలి (పావు) ¼ పేజీ | రు. 50-00 |

# అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన అత్యాచారాలు

(అత్యవసర పరిస్థితి కాలంలో జరిగిన నిర్బంధ రిటైర్ మెంటుల సందర్భంగాను, కుటుంబ నియంత్రణ ఆపరేషనుల సందర్భంగాను, నిరంకుశాధికారులు అనేక అత్యాచారాలు జరిపారు. అవి వెలుగులోకి రావల్సిన అవసరం ఎంతైనావుంది. అటువంటి పూర్తివివరాలు పంపితే యీ శీర్షిక క్రింద ప్రచురించ గలం. సం॥)

అత్యవసర పరిస్థితి కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో 6 వేల మందిని నిర్బంధ రిటయిర్ మెంట్‌కు గురిచేశారు. అందు ఉపాధ్యాయులు అత్యధికంగా ఉన్నారు. అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే ఈ సంఖ్య హెచ్చు.

అవినీతి, అసమర్థతల పేరుతో నిర్బంధ రిటైర్ మెంట్ చేసే అవకాశం నిరంకుశ అధికారవర్గం చేతిలో పెట్టబడింది. అవినీతికి, దురహంకారానికి ఆలవాలమైన ఈ నిరంకుశాధికారులు స్క్రీనింగ్ కమిటీగా స్వైరవిహారం చేశారు. వీరికి వంతదారులుగా ఉన్న డిపార్ట్ మెంట్ పెద్దలు కక్షసాధింపు చర్యలకు పూనుకొని జీవితాలనే బలిగొన్నారు.

నిజానికి అవినీతి పరులెవ్వరూ నిర్బంధ రిటైర్ మెంట్ కత్తెరకు గురికాలేదు. వారి పీఠాలు పదిలంగానేవున్నాయి. నీతిగా నిజాయితీగా బ్రతికేవారు, అవినీతిని అక్రమాలను ఎదిరించేవారు, విధ్యుక్త ధర్మాన్ని చక్కగా నిర్వర్తించేవారు అనేకులు నిలువునా బలయిపోయారు. వారికుటుంబాలుకుప్పగా కూలిపోయాయి. వారి భార్యాబిడ్డలు ఆకలి చావులకు గురయ్యారు. ఎందరో పస్తులతో దుఃఖభారంతో దారితెన్నులేక ఇప్పటికీ తల్లడిల్లిపోతూనే వున్నారు.

చేయని నేరానికి శిక్ష యిది. నీతిగా బ్రతికి నందుకు ఫలితమిది. అన్యాయాలను ఎదిరించినందుకు బహుమతియిది. అత్యవసర పరిస్థితి భయంకర పాలనలో తమకు జరిగిన అన్యాయాలను చెప్పుకొనే అవకాశం లేకా, చెప్పినా వినేవారులేకా కుమిలిపోయిన మూగజీవాలబాధకు ఇప్పుడైనా విముక్తివుందా?

నిరంకుశ ఉద్యోగులు ఈ విషయంలో ఎంత దురహంకారంతో వ్యవహరించారో, వారికి ఎలా పట్టుపగ్గాలు లేక పోయాయో మచ్చుకు ఒక ఉదాహరణ:

తూర్పుగోదావరి జిల్లాలో ముమ్మిడివరం సమితిలో శ్రీ యం. నాగేంద్రరావు అక్రమ బదిలీ గురించి సమితి సంఘం ధర్నా కార్యక్రమం చేబట్టింది. జిల్లాకలెక్టర్ హామీ ప్రకారం దాన్ని విరమించినా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ రాజును అక్రమంగా అరెస్టుచేశారు. జరిగిన అన్యాయాన్ని విని పంచాయితీరాజ్ మంత్రి శ్రీ నాగేంద్రరావుగారి బదిలీని రద్దుచేసినా, సమితి మేనేజిమెంటు దాన్ని అమలు పరచక, కక్షబట్టి ఆయన్ని విశాఖపట్నం జిల్లాకు సరెండర్ చేయించారు.

సమితిలో బి.డి.ఓ.శ్రీ యస్. రామచంద్రరావు, విద్యా విస్తరణాధికారి శ్రీ ఐ.వి. శ్రీనివాసరావు తమ అక్రమ చర్యల్ని ఎదిరిస్తూ పీడితోపాధ్యాయుల పక్షాన నిలబడిన సమితి సంఘ ఉనికిని సహింపలేక దాన్ని రూపుమాప తలపెట్టేరు. వారిదృష్టి సీనియర్ కార్యకర్త అయిన సమితి సంఘాధ్యక్షుడు శ్రీ గంగిశెట్టిపై బడింది. 'నీవుసంఘానికి రాజీనామాచేసి దానికి వ్యతిరేకంగా ఒకప్రకటన ఇవ్వమని బలవంతపెట్టేరు. ఆ ప్రాంతంలో ఉద్యమ నిర్మాతగా 20 ఏండ్లుగా ఉపాధ్యాయుల పక్షాననిల్చి పనిచేసిన శ్రీ గంగిశెట్టి 'ఉద్యమమా ? ఉద్యోగమా ?' అనే అగ్ని పరీక్షకు నిలబడి దానికి నిరాకరిస్తే, కంపల్సరీ రిటైర్ చేస్తానని బి. డి. ఓ. బెదిరించారు. 'నా సర్వీసులో ఎటువంటి చెడు రిమార్కులు లేవుగదా! ఎలాచేస్తారు' అని గంగిశెట్టి గారడిగితే 'అదంతా నా చేతిలోపని ' అని బి. డి. ఓ. హుంకరించి ఆ విధంగానే 5-1-76న ఆయన్ని అక్రమంగా నిర్బంధ రిటైర్ మెంటుకు గురిచేశారు.

ఇకపై ముమ్మిడివరం సమితి మేనేజిమెంటుకు పట్టు పగ్గాలు లేక పోయాయి 'ఒకర్ని సరెండ్ చేశాం... ఇంకొకర్ని అరెస్టు చేయించాం. మరొకర్ని ఉద్యోగం ఊడగొట్టేం... మా పని అంతే' అంటూ సంఘ కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు ఛార్జిమెమోలు, శర పరంపరగా సాగించి సర్పంచ్‌ల ద్వారా బెదిరింపు చర్యలకు దిగి సంఘానికి రాజీనామా పెట్టండని నిర్బంధ పెట్టేరు. కార్యకర్తల్ని సెంటర్లకు పోరాదని ఆంక్షల సర్క్యులర్లు పెట్టేరు. అనారోగ్యంతో ఉన్న సమితి సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మాణిక్యంగారిని మారుమూలలకు బదిలీ చేశారు. సరెండర్ చేయబడ్డ నాగేంద్రరావుగారి తల్లి మరణించినా, భార్య పిల్లలు హాస్పటల్ పాలయినా సంవత్సరంపైగా జీతంయివ్వకబిగబట్టేరు. సమితిలో భయంకర వాతావరణాన్ని సృష్టించి, విద్యా బోధనకు అవరోధాలు కల్పించి అల్లకల్లోలం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ గంగిశెట్టిగారి లాంటి అనేక మందిని నిర్బంధ రిటైర్ మెంటుకు బలిచేయడం జరిగింది. మచ్చలేని సర్వీసుగలవారి ననేకుల్ని కక్షసాధింపు చర్యలకు గురిచేయడం జరిగింది. అటువంటివారు వారి కుటుంబాలతో నిరాహారదీక్షలు సాగించారు. తమకు జరిగిన అన్యాయల్ని రివ్యూ కమిటీకి అప్పీలు చేసుకున్నా వాటి సంగతి అతీ గతీ తెలలేదు. మొన్న మొన్న అనంతపురంలోనూ ఇతర ప్రాంతాలలోనూ జరిగిన ఆందోళన దానిలో భాగమే.

ప్రభుత్వం ఎట్టి మినహాయింపులు లేకుండా అత్యవసర పరిస్థితి కాలంలో నిర్బంధ రిటైర్ మెంట్‌కు గురిచేసిన ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలనీ, వారి కుటుంబాల్ని ఆదుకోవాలనీ, దానికి వెంటనే చర్యలు తీసుకోవాలనీ ఈ సందర్భంలో కోరుతున్నాం.

నిరంకుశ అధికారుల కాలం పోయింది. వారి పాపాలు బ్రద్దలయే రోజు వచ్చింది. ఎట్టి తటాపటాయింపులు లేకుండా, అత్యవసర పరిస్థితి కాలంలో ఇలాంటి దారుణ కృత్యాలు సాగించిన నిరంకుశాధికారులపై బహిరంగ విచారణ జరపాలని, వారు తిరిగి ఎప్పుడూ తలఎత్తకుండా కఠినంగా శిక్షించాలనీ ఈ సందర్భంలో డిమాండ్ చేస్తున్నాం.



ఖమ్మంజిల్లా శాఖ : ది 20-6-1977న ఆంధ్ర ప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు శ్రీ వి. సూర్యనారాయణరాజు, జిల్లా సంఘం తరపున శ్రీ వి. మల్లికార్జునరావు, శ్రీ బి. నరసింహారావు గారలు డి.ఇ.ఓ గారిని కలసి భద్రాచలంలోని కొర్రాజులగుట్ట ఎయిడెడ్ యు.పి స్కూల్‌లో పనిచేస్తూ గ్రేడ్ 1 హిందీపండిట్ ట్రైనింగు పూర్తిచేసికొనివచ్చిన శ్రీ కె. సర్వేశ్వరరావుగారిని ఆ పాఠశాల మేనేజర్ జాయిన్ చేసుకొనుటకు అనుమతించక నెల రోజులనుండి ఇబ్బందులు పెట్టుట అక్రమమని తగినచర్య తీసుకోవలసిందిగా కోరారు. వారు వెంటనే కొత్తగూడెం డి ఐ గారిచే విచారణ జరిపించుటకు ఉత్తర్వులనిచ్చారు. అలాగే భద్రాచలం డివిజన్‌లోని ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపుపైకూడా వారికి విజ్ఞప్తిచేయగా వెంటనే తగుఏర్పాట్లు చేస్తామని ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చారు.

## సమైక్య ఉద్యమానికి ఘనవిజయం !

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం సమితి ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకొనడానికై సమితి ఉపాధ్యాయ సంఘాలు చేసిన కృషి విఫలం కాగా, సమితి ఏరియాలోగల రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, పంచాయితీరాజ్ ఉపాధ్యాయ సంఘాలప్రతినిధులు సంయుక్త కార్యాచరణ కమిటీనిఏర్పాటు చేసుకొనడం జరిగింది. కన్వీనర్‌గా ఎన్నికైన శ్రీ ఆర్. పురుషోత్తంరావు, 15-6-77 నుండి సమితిఆఫీసుముందు సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం ప్రారంభం కాగలదని సమితి అధికారులకు నోటీసుఇచ్చారు. తదుపరి 8-7-77నజిల్లాకలెక్టరు గారిని కలుసు కొనిన ఒక సమిష్టి ప్రతినిధి వర్గానికి 'తాము జోక్యంచేసుకొని సమస్యలను పరిష్కరింపజేయగలమని' హామీ ఇచ్చిన ఫలితంగా నిరాహారదీక్షల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేయబడింది. కలెక్టరుగారి జోక్యం ఫలితంగా ఎరియర్సు: జె. ఆర్. సి. టి, ఎ.లు చెల్లింపబడినవి. వార్షిక ఇంక్రిమెంట్లు సరెండరు లీవులు మంజూరు చేయబడినవి. ముఖ్యంగా టి. టి, ఎ. లు చెల్లింపబడినవి. ఇది సమితి చరిత్రలోనే అపూర్వమనీ, ఉపాధ్యాయుల సమైక్యఉద్యమానికి ఘన విజయమనీ సమితి ఉధ్యాయులు చెప్పుకుంటున్నారు.

అయితే, ప్రభుత్వం వారి టెలిగ్రాఫిక్ ఉత్తర్వుల కారణంగా అక్రమ బదిలీలను సవరింపజేసుకొనడం సాధ్యపడలేదని కాని 4-7-77వ తేదీన వెలువడిన ప్రభుత్వ నూతన ఉత్తర్వుల ప్రకారం ఈ డిమాండ్‌ను కూడా సమైక్య ఉద్యమం ద్వారానే సాధించుకొనే కృషి కొన సాగగలదనీ కన్వీనర్ శ్రీ ఆర్ పురుషోత్తమరావు తెలియజేస్తున్నారు.

హైదరాబాదునగరశాఖ : నగరశాఖ యు టి ఎఫ్ అధ్యక్షుడు శ్రీ వి భాస్కరశర్మ, జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. నరహరి జూన్ 29 న నగర విద్యాధికారి శ్రీ డి. సి. వెంకట సుబ్బన్నగారిని కలిసి మెమోరాండం సమర్పించి చర్చించారు.

(1) సర్వీసులో ఉన్న బి. ఇ డి. లందరినీ సబ్జక్టులతో నిమిత్తం లేకుండా ప్రమోషన్ ఇవ్వాలని కోరగా సబ్జక్టుల అవసరాన్నిబట్టే ప్రమోషన్ ఇవ్వటం జరుగుతుందనీ, అర్హుసబ్జక్టులలో అవసరాన్నిమించి టీచర్లున్నారనిఅన్నారు. (2) వివిధ కేటగిరిలకు చెందిన ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరగా భర్తీకి పాఠశాలల డైరెక్టర్‌గారు నిషేధంవిధించారని, దానిని ఎత్తివేయాల్సిందని వారినికోరేననీ వారంగీకరించారనీ, ఖాళీల సంఖ్య తెలుసుకొంటున్నాననీ, త్వరలో భర్తీ చేయగలమనీ అన్నారు. (3) సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, భాషా పండితులకు సెలక్షన్ గ్రేడులను వెంటనే అమలు చేయాలని కోరగా, ఆ విషయం ప్రాసెస్‌లోఉన్నదనీ, ఉత్తరువులు త్వరలో విడుదల అవుతాయనీ అన్నారు. (4) అన్ని కేటగిరీ టీచర్లను రెగ్యులరైజ్ చేస్తూ వెంటనే ఉత్తరువులు జారీ చేయాలని కోరగా 'ఇంకా యాంటిసిడెంట్ రిపోర్టులు 37 మందివి రావలసి ఉన్నవని, అవిరాగానే ఉత్తర్వులు జారీ చేస్తామనీ అన్నారు.

నెల్లూరుజిల్లా : జిల్లా యు. టి. యఫ్. సబ్ కమిటీ సమావేశం 26-6-77 న శ్రీ యం. పోతురాజుగారి అధ్యక్షతన జరిగింది. ఖమ్మంలో జరుగబోవు రాష్ట్ర మహాసభ ఖర్చులకు జిల్లాకిచ్చిన కోటా పూర్తిచేయాలని, మహాసభలకు టూరిస్టు బస్సు ఏర్పాటుచేసి కార్యకర్తల ప్రయాణానికి వసతి కల్పించాలని ఆ సమావేశంలో నిర్ణయింపబడింది.

77 జనవరిలో సమన్వయ సమావేశంలో చర్చించిన సమస్యలు యీనాటికి పరిష్కారంగానందున జులై నెలాఖరులోగా పరిష్కారంగానిచో ఆగష్టు మొదటి వారంలో ప్రత్యక్ష చర్య జరపాలని ఏకగ్రీవంగా తీర్మానింపబడింది. పరిష్కారం గాని సమస్యలు (1) సి. డి. మొదటి వాయిదాసొమ్ముఇంకను కొందరికివ్వకపోవుట (2) శిక్షణ కాలానికి పండితులకు వేతనాలివ్వకుండుట (3) గ్రేడ్ II పండితులకు నూతన వేతనాలివ్వకపోవుట (4) సెలక్షన్‌గ్రేడ్ అమలు చేయకపోవుట మొదలగు 11 సమస్యలు గలవు.

కృష్ణాజిల్లా శాఖ : 5-6-77 శ్రీ ఆర్. వెంకటరత్నంగారి అధ్యక్షతన హనుమాన్‌జంక్షన్‌లో జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం జరిగింది. తొలుత జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం.ఏసురత్నం ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. పిదప రాష్ట్ర సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ కె.నారాయణరావు, శ్రీ యన్ సీతారామాచారిగార్లు 'యు టి.యఫ్. రాష్ట్ర వ్యాప్తంగా పీడిత ఉపాధ్యాయులపక్షాన నిలబడి అనేక పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తున్నదనీ, దాని

పురోభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని, ఉద్ఘాటిస్తూ ఖమ్మంలో జరుగనున్న యు.టి.యఫ్. ద్వితీయ మహాసభల్ని జయప్రదం చేయటానికి విరాళాలు వసూలుచేయటమే గాకుండా ఎక్కువ మంది ప్రతినిధులు దానికి హాజరుకావల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

చివరకి జిల్లా స్థాయి సమన్వయ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలనీ, ఎయిడెడ్ టీచర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యా శాఖాధికారిగారిని కోరుతూ వివిధ తీర్మానాలు చేశారు.

**రాయబారాలు :** 6-6-77న జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏసురత్నం జడ్. పి. శక్రటరీ గారిని, వారి కార్యాలయంలో కలుసుకొని 'జిల్లా కో ఆర్డినేషన్ మీటింగు వెంటనే ఏర్పాటు చేయాలని, గత జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌లో జరిగిన అక్రమ బదిలీలను సరిజేయాలనీ, ఈడ్పుగల్లు జడ్. పి. హెడ్మాష్టరుగార్కి బట్వాడా కావల్సిన ఇంక్రిమెంట్లుతేడా ఎరియర్సు వెంటనే ఇవ్వాలని, గన్నవరం సమితికి చెందిన శ్రీ షేక్ ఇమాం సాహెబ్ (హిందీపండిట్) గారి ఒరిజినల్ హిందీ సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలని, పెడసనగల్లు జడ్. పి. హైస్కూలు టీచర్లు శ్రీ డి. వి. రామారావు, డి. వుల్లారావు గార్లకు సి. డి మొదటి వాయిదా సొమ్ము వెంటనే చెల్లించాలని వివిధ సమస్యలపై రాయబారం నడిపేరు. సమన్వయ సమావేశం జూన్‌లో ఏర్పాటు చేస్తామనీ, ఇతర సమస్యలపై వెంటనేతగు చర్యలు తీసుకుంటామనీ జడ్. పి. శక్రటరీగారు హామీ ఇచ్చారు.

**గన్నవరం సమితి :** 16-5-77 న యు. టి యఫ్. సమితిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరాములు, జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏసురత్నం సమితి స్పెషల్ ఆఫీసర్‌గారిని విజయవాడలో కలిసి వివిధ సమస్యలపై మెమొరాండం యిచ్చి చర్చించారు. గన్నవరం సమితిలో టేకెనోవర్ ఉపాధ్యాయుల రీఫిక్సేషన్ తాలూకు సప్లిమెంటు బిల్లులు 1-11-58 నుండి ఆ ఉపాధ్యాయులు ఎన్నిపాఠశాలలలో పని చేశారో అన్నిపాఠశాలలనుండి తయారుచేసి పంపించాలనే గన్నవరం బి. డి. ఓ గారి ఉత్తర్వు ఆచరణ సాధ్యంకాదనీ, ఆ ఉత్తర్వు రద్దుపరిచి టేకెనోవర్ ఉపాధ్యాయులు ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలనుండే ఒకేసప్లిమెంట్ బిల్లు తయారు చేయుటకు ఉత్తర్వులు జారీచేయాలనీ, నూజివీడు సమితిలో పనిచేస్తున్న శ్రీ కె. జాన్‌గారిని ఆయన భార్య పనిచేస్తున్న గన్నవరం సమితికి బదిలీ చేయాలని, కండక్టెర్స్‌లకు గత 2 మాసాల జీతాలు వెంటనే బట్వాడా చేయాలని ఆ మెమొరాండంలో కోరేరు. శ్రీ స్పెషల్ ఆఫీసర్‌గారు గన్నవరం బి. డి. ఓ. తో మాట్లాడి పై సమస్యలు పరిష్కరింపగలనని చెప్పటమేగాక టేకెనోవర్ టీచర్లు ప్రస్తుతం పనిచేస్తున్న

---


# 1977 మెట్రిక్ ఫలితములు

# అ ఖ ం డ వి జ య ం

## వరుసగా 6 సం॥ల నుండి 100%

హాజరయిన విద్యార్థులు 30

# ప్ర థ మ శ్రే ణి 26

ద్వితీయ శ్రేణి - 3     తృతీయ శ్రేణి - 1

# విశ్వభారతి విద్యానికేతన్ - గుడివాడ

ప్ర వే శ ము - జూ న్ 27 వ ర కు

ప్రవేశపు తరగతులు - కిండర్ గార్డెన్ నుండి 5 వ తరగతి

ఆంగ్లశాఖా డైరెక్టరు :- శ్రీ S. P. RAGLAND, M. A., L. T. (రిటైర్డ్ ప్రిన్సిపాల్)

వేమూరి రామకృష్ణయ్య, B.A., B.Ed.
ప్రధానోపాధ్యాయులు, (Retired H.M. Z.P.H.S.)

పి. శ్రీమన్నారాయణ,
వ్యవస్థాపకులు & ప్రిన్సిపాల్

## 7 వ త ర గ తి 100%

స్కూళ్ళలోనే మొత్తం పీరియడ్‌కు ఒకేసప్లిమెంట్ బిల్లు తయారు చేయాలని ఆర్డర్లు ఇచ్చారు.

## తూ.గో. జిల్లా ఏజన్సీ ఉపాధ్యాయుల సమావేశం

19-6-77 వ గోకవరంలో శ్రీ టి. రంగారావుగారి అధ్యక్షతన ఏజన్సీ ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి శ్రీ టి. వెంకట్రావు సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా కౌన్సిల్ నిర్ణయాల్ని తెలియజేశారు. వివప జిల్లాసంఘాధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావు జిల్లా, రాష్ట్ర ఉద్యమాన్ని సమీక్షించారు. తరువాత ఆర్. చోడవరం సమితికి అధ్యక్షులుగా శ్రీ జి. ముత్యాలు ఉపాధ్యక్షులుగా శ్రీ టి. నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి. సత్యనారాయణ కార్యదర్శిగా శ్రీ టి. బి. అప్పలస్వామి ఎన్నికయ్యారు. ఆర్. చోడవరంనుండి శ్రీ ఆర్. గోపాలస్వామి, దేవీపట్నంనుండి శ్రీ యస్. యమ్. షబ్బీరాలీ సాహెబ్, ఫోక్సుపేట నుండి శ్రీ బి. భీమరాజు, ఇందుకూరుపేటనుండి శ్రీ ఆర్. పల్లయ్య, శ్రీ యస్. భాస్కరరావుగార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఖమ్మం మహాసభలకు రు. 400ల విరాళం, పదిమంది ప్రతినిధులను పంపాలని నిర్ణయాలు తీసుకోవటం జరిగింది. అడ్డతీగల సమితి కార్యదర్శి శ్రీ యమ్.ఎ. ప్రసాద్ సందేశం పిమ్మట సమావేశం జయప్రదంగా ముగిసింది.

**అనంతపురం జిల్లా:** జిల్లాలో నిర్బంధ రిట్రెంచ్‌మెంట్‌కుగురియైన 30మంది ఉపాధ్యాయులుతిరిగి వుద్యోగాలు పొందుటకు జిల్లాపరిషత్ ఆఫీసుముందు జూన్ 10, 11 తేదీలలో నిరాహారవ్రతం సాగించారు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పురప్రముఖులు నిరాహారవ్రత శిబిరానికివచ్చి ఉద్యోగాలిప్పించగలమని హామీలిచ్చిన ఫలితంగా చివరికి నిరాహార వ్రతం విరమించటం జరిగింది.

**కొల్లాపురం సమితి :** సమితిలో పేరుకొని ఉన్న అనేక సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ మరియు బి.డి.ఓ. గార్లను కలసి సమస్యల పరిష్కారానికి ఈ క్రింది సమస్యలను అధికార్ల దృష్టికి తేవడం జరిగింది. 1977 మార్చి నెలలో ఇవ్వవలసిన ఇంక్రిమెంట్లు యింతవరకు యివ్వకపోవడం, 1971 లో సమ్మెకాలంలో యల్. ఐ. సి. ప్రీమియమ్ డబ్బులు పంపకపోవుటగురించి, రీఫిక్సేషన్ విషయమై తొందరగా పరిష్కార మార్గం వెతకమని, నీటిమునక ప్రాంతం ఉపాధ్యాయుల బదిలీలను గురించి, కలెక్టరు ఆదేశానుసారం 25 కుటుంబనియంత్రణ అపరేషన్ కేసులను చేయించిన వారి బదిలీలను గురించి, టెలివిజన్ అపరేటర్లుగా పనిచేసినవారి బకాయిల చెల్లింపు మరియు ఇట్టి అపరేటర్ల సెలవు రోజుల కాలానికి లీవురిజర్వును గురించి, కుటుంబ సంక్షేమ పథకం కార్డులు యింతవరకు ఉపాధ్యాయులకు ఇవ్వకపోవుట, యు పి.యస్.లకు తగిన సిబ్బందిలేనందున కనీసం తాత్కాలిక నియామకంచేయడం గురించి ఇంకా అనేక సమస్యల పరిష్కారమునకై అధికార్లతో చర్చించడమైనది.

చర్చలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగినవి. పై సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని స్పెషల్ ఆఫీసర్ మరియు బి.డి.ఓగార్లు హామీ ఇచ్చిరి. చర్చల్లో సమితిశాఖ అధ్యక్షులు శ్రీ పి. రంగయ్య, జిల్లా ఫెడరేషన్ నాయకులు శ్రీ ఆర్. రాంరెడ్డిగార్లు పాల్గొనిరి.

**అమలాపురం పట్టణశాఖ :** అమలాపురం పట్టణశాఖ కార్యవర్గ సమావేశం శ్రీమతి ఎ.లెనోర అధ్యక్షతను 26-6-77వ తేదీన వ్యాపారిపీధి స్కూలునందు జరిగింది. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణరాజు రాష్ట్ర జిల్లాశాఖల కృషి ఖమ్మంలో జరగనున్న రాష్ట్రద్వితీయ విద్యామహాసభల ప్రాముఖ్యత వాటిని జయప్రదం చేయుటకు నెరవేర్చవలసిన కర్తవ్యాలు వివరించారు. చర్చలలో శ్రీయుతులు జి. సోమేశ్వరరావు, పి. వి. ఎన్. రాజు, ఎ. ఉమామహేశ్వరరావు కె. గణపతిరావు, ప్రసాద్‌చౌదరి; శ్రీమతి కె. ఎలిజబెత్ పాల్గొన్నారు. అనంతరము ఈక్రింది తీర్మానాలు ఆమోదించారు.

(1) ఉపాధ్యాయుల బిడ్డలకు ఉచిత విద్యాసౌకర్యాలు కలిగించాలని. (2) ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 60 సం॥లకు పెంచాలని. (3) నాన్‌టీచింగ్ స్టాఫ్ న్యాయమైన కోర్కెలను వెంటనే అంగీకరించి, సమ్మెవిరమణకు తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

**రాజానగరం సమితి:** యు. టి. యఫ్. రిప్రజెంటేషన్ ఫలితంగా 1972 ఆగస్టులో తాత్కాలికంగా ఆగిపోయిన టి. ఎ. సెంటర్లు బి. డి. ఓ. గారి ఆర్డర్ల ఫలితంగా 77-78విద్యా సంవత్సరం నుండి పునరుద్ధరించబడ్డాయి. కీ. శే. సి. హెచ్. రామకృష్ణా రావుగారి అకాలమరణానికి కడియంలోను, ధవిళేశ్వరం లోను సంతాపసభలు జరిగేయి. 2-7-77న సమితి శాఖ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ కె, బ్రహ్మజీరావు, శ్రీ వి. వెంకటరెడ్డి. శ్రీ బి. డి. ఓ. గారితో సమస్యలపై రాయబారాలు జరిపారు. సెంటరు సమావేశాలకు టీచర్లు హాజరు కావచ్చని, ఆరోజులకు జీతం తప్పక వస్తుందని, పాఠశాలల పర్యవేక్షణాధికారులు సెంటర్లకు తప్పకహాజరై విద్యావిషయాల్లో ఉపాధ్యాయుల నుండి వినదగుతగు సూచనలివ్వాలని, అవసర ప్రాతిపదికగా అదనపు పోస్టులు మంజూరు చేయాలనీ, బదిలీలపై ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి తగు చర్యలను తీసుకొనగలమని, 11-7-77న సమన్వయ సమావేశం ఏర్పాటుచేయగలమని శ్రీ బి, డి. ఒ. గారన్నారు.

**మహబూబ్‌నగర్ జిల్లా శాఖ :** 4-7-77న జిల్లా శాఖ తరవున ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. విజయకుమార్ పరిషత్తు విద్యాశాఖాధికారిగార్కి అన్నికేడర్ల ఉపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధం చేయాలనీ, రీఫిక్సేషన్‌పే ఎనామలీస్ అన్ని కేడర్లలో సవరించాలనీ మొత్తం 10 సమస్యలతో రిప్రజెంట్ చేశారు. అలాగే మండల విద్యాశాఖాధికారిగార్కి జిల్లాకామన్ ఎగ్జామినేషన్‌బోర్డు సరియైన పద్ధతిలో నిర్వహించాలనీ, ఉన్నత తరగతులను బోధించే జూనియర్ పండితులకు స్పెషల్‌పే మంజూరు చేయాలనీ మొత్తం 5 సమస్యలతో రిప్రజెంట్ చేశారు. కొల్లాపూర్ పంచాయితీ సమితి బి. డి. ఓ గార్కి జి. ఓ. ప్రకారం సమితిసంఘ ప్రాతినిధ్యాన్ని అంగీకరించి సమస్యా పరిష్కారానికి తోడ్పడవలసిందిగా కోరేరు.

బిజినాపల్లి సమితి : 3-7-77న జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ కె. రాంరెడ్డిగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ బి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ కె.సుధాకర్ రెడ్డి, శ్రీ దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. జంబుల్ రెడ్డి, కార్యదర్శులుగా శ్రీ యస్. నరసింహమూర్తి, శ్రీ యస్. కొండా రెడ్డి మరి 7 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్‌గా శ్రీ వి. నిరంజన్‌గౌడ్ ఎన్నికయ్యారు. సమావేశంలో శ్రీ యస్. విజయకుమార్, శ్రీ టి. రామకృష్ణారెడ్డి, శ్రీ డి. వెంకటరెడ్డి, శ్రీ యం.డి ఖాన్, శ్రీ సామిరెడ్డి, శ్రీ కె. రాందాసు, శ్రీ జానకిరాంరెడ్డిగార్లు పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి తగుసూచనలిస్తూ సందేశాలిచ్చారు.

పెద్దాపురం సమితి: 23-6-77న కాంద్రకోటలో శ్రీ కె. యస్. జమేదానుగారి అధ్యక్షతన సమితి శాఖ కార్యవర్గ విస్తృత సమావేశం జరిగింది. సమితిశాఖ అధ్యక్షులు శ్రీ వి. వ్యాసమూర్తి సమావేశ ఉద్దేశ్యాలను వివరించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. డేవిడ్‌రాజు కృషి నివేదిక ప్రవేశపెట్టారు. తూ. గో. జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీ డి. త్రిమూర్తులు, మండపేటలో జరిగిన జిల్లా కౌన్సిల్ నిర్ణయాలు తెలియజేశారు. జిల్లాసంఘాధ్యక్షుడు శ్రీ వి. బి. ముత్తారావు ఆసమావేశానికి హాజరై సందేశమిస్తూ ఖమ్మం మహాసభల ప్రాముఖ్యాన్ని వివరించి విరాళాలకు విజ్ఞప్తిచేశారు, కాంద్రకోట సెంటర్ టీచర్ల మహాసభల విరాళంగా రు. 116 లు ప్రకటించారు. పిదప సమస్యలకు చెందిన వివిధ తీర్మానాలు ఆమోదించారు.

రేపల్లె సమితిశాఖ : 10-6-77న శ్రీ పి. జేను పాదంగారి అధ్యక్షతన రేపల్లెలో సమితిశాఖ కార్యవర్గ విస్తృత సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. గోపాలరాజు కృషినివేదిక సమర్పించారు. చర్చానంతరం నివేదిక ఆమోదించబడింది. పిదప ముఖ్యమంత్రి హామీలు అమలు పరచాలనీ, 1968కి పూర్వం 1044 జి. ఓ. మేరకు రావలసిన ఎరియర్సు గ్రాంటు రిలీజు చేయాలనీ వివిధ సమస్యలకు చెందిన తీర్మానాలు ఆమోదించారు.

రాయబారాలు : తమపరి బి. డి. ఓ. గారిని కలసి వివిధ సమస్యలపై మెమొరాండం ఇవ్వటం జరిగింది. ఈ చర్చలలో సమితిశాఖ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ యస్. వి. బసవయ్య, శ్రీ సి హెచ్ గోపాలరాజుగార్లు అధ్వర్యం వహించారు. బి.డి.ఓ.గారు సమస్యల్ని సావధానంగావిని సాధ్యమైనంత తక్కువ కాలంలో వాటిని పరిష్కరింపగలమని హామీనిచ్చారు.


ఐక్య ఉపాధ్యాయకు శుభాకాంక్షలు

కృష్ణమోహన్ అండ్ కో

బుక్ సెల్లర్స్ అండ్ స్టేషనర్స్

గుడివాడ - కృష్ణాజిల్లా

మీకు కావలసిన అన్ని రకముల

హైస్కూలు, కాలేజి పుస్తకములు

జనరల్ పుస్తకములు, నోటు పుస్తకములు

స్టేషనరీ నకాలముతో నప్లై చేయబడును

శాంతి నికేతన్

శాంతినగర్ :: గుడివాడ

నర్సరీ నుండి 10 వ తరగతి వరకు

ఉత్తమ శిక్షణ లభించును

ఏప్రిల్ 77 మెట్రిక్, 7 వ తరగతి

ఫలితములు 100%

అట్లూరి బసవయ్య, బి.ఏ. లిట్

ప్రిన్సిపాల్

మూల్యాంకన పద్ధతి విస్తృత పరచబడిన

సరికొత్త రివైజుడు ప్రింటు

## "శ్రీ గిరిజా గైడ్సు"

### 3, 4, 5 తరగతులకు

[రచన : శ్రీ బి. శోభనాచలం]

పరీక్షా విధానంలో వచ్చిన సరిక్రొత్త పద్ధతి నను సరించి మన 'శ్రీ గిరిజా గైడ్సు' పూర్తిగ రివైజు కాబడి, అధిక పుటలతో వెలువడినాయి.

ఈ తరగతులకు అచ్చు పుస్తకములు మారకున్నను, మూల్యాంకనా విధానము, యస్.సి.ఇ.ఆర్.టి. మోడలు దృష్టియందుంచుకొని 'గైడ్సు'ను రివైజు చేసినందున, క్రొత్త ప్రింటులో పుటల సంఖ్య పెరిగినది. విద్యా స్థాయిలో వచ్చిన నూతన పోకడలను విద్యార్థుల కందించుటలో ఈ పెరుగుదల తప్పలేదు! కనుక ఇంతకు ముందున్న పాత గైడ్సు అంతగా పనికిరావు.

కనుక ప్రతిఒక్కరు ఈ క్రింది రేట్లతో వెలువడిన సరిక్రొత్త ఎడిషన్‌ను చేపట్టి సత్ఫలితముల నందగలరని ఆశించుచున్నాం.

"శ్రీ గిరిజా గైడ్సు" – ప్రతి గైడునందు అన్ని సబ్జక్టులు ఉంటాయి !

వెల : V రు. 4-25,
IV రు. 3-50, III రు. 3-00

### శ్రీ గిరిజా పబ్లికేషన్సు

మెయిన్ బజార్, విజయవాడ-1

[మీ ఎం. ఓ. లు ఈ పై అడ్రసునకే పంపండి]

**సామర్లకోట సమితి :** 18-6-77న సమితి ఆఫీసులో యు.టి.యఫ్. కార్యకర్తలు శ్రీ జి యు. భాస్కరరావు, శ్రీ ఎ. సూర్యారావు, శ్రీ బి. డి. ఓ. గారిని కలసి కండెక్టెడ్‌లకు నూతన వేతనాల జి.ఓ. అమలు పరచాలని, 1-4-70 నుండి జీతాలలోని వ్యత్యాసాల, డి.ఎ లోని వ్యత్యాసాలకు చెందిన అరియర్స్ చెల్లించాలని మొత్తం 14సమస్యలు మెమొరాండంగా ఇచ్చి చర్చించటం జరిగింది

**కపిలేశ్వరపురం సమితి :** 20-5-77 న స్పెషల్ ఆఫీసర్ గారితో సమన్వయ సమావేశం జరిగింది. సమితి యు.టి.యఫ్. శాఖపక్షాన శ్రీయుతులు ఎల్. చిన్నబ్బాయి, ఎమ్. సూర్యనారాయణ, బి. ఎస్. కాశీవిశ్వేశ్వరరావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ పి బి. ముత్తారావు, శ్రీ వి. సూర్యనారాయణరాజుగార్లు దానిలో పాల్గొన్నారు. 13-6-77 లోగా అక్రమ బదిలీలు రద్దుచేస్తామనీ, 180 జి ఓ. ప్రకారం ఇంక్రిమెంట్ తేదీ మార్పుచేస్తామని, సీనియారిటీ లిస్టురివైజ్ చేసి పదిరోజుల్లో ప్రకటిస్తామనీ మొత్తం 24 సమస్యలపై సమాధానాలు వ్రాతపూర్వకంగా ఇచ్చారు. సమస్యలపరిష్కారానికి సుహృద్భావంతో తోడ్పడినఅధికారులందరికి సమితిశాఖపక్షాన అభివందనలు తెల్పారు.

**నరసంపేట సమితి :** 20-5-77 న సమితి కార్యాలయంలో బి. డి. ఓ. గారి అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. 1960 నుండి ఇట్టి సమావేశం జరగటం ఇదే మొదలు. ఆ సమావేశంలో అధికారుల తరఫున బి.డి.ఓ,ఇ.ఓ. (విద్య)ఆఫీసు సిబ్బంది. యు. టి. యఫ్. తరఫున సమితిశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ జి. మల్లయ్య శ్రీ యం. సుందరయ్యగార్లు పాల్గొనిరి. 34సమస్యలపై సుదీర్ఘ చర్చానంతరం అధికసమస్యల పరిష్కారానికై నిర్ణయాలు గైకొనబడ్డాయి. సర్వీసుబుక్స్‌ని పరిశీలనార్థమై ఉపాధ్యాయులకిచ్చుటకు, పాఠశాలలకు తగు ఫర్నిచర్ సప్లయి చేయుటకు, వాటి రిపేర్సుకు ఇతరులు అడ్డుపడినా అధికారులుఅంగీకారాన్ని తెల్పారు. చివరికిసహకరించిన బి.డి.ఓ. గార్కి సమితిశాఖ తరఫున అభివందనలు తెల్పబడినవి.

## అనంతపురం జిల్లాలో అక్రమ బదిలీల రద్దు

జిల్లా యు.టి.యఫ్.శాఖ కృషి ఫలితంగా, శ్రీ యం. జె. మాణిక్యరావు, శ్రీ యం. మాధవరావు యం.యల్ సి.ల సహకారంతో భార్యాభర్తలకు చెందిన అక్రమ బదిలీలు పంచాయితీ శాఖ వారిచే రద్దు గావింపబడినందుకు ప్రధానకార్యదర్శి శ్రీ బి. వెంకటసుబ్బయ్య అభినందనలు తెల్పుతున్నారు

## అభివందనలు

రంగంపేట సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణారావు పంచదార కొఱకు ఉపాధ్యాయులు పడుఇక్కట్లను తూ. గో. జిల్లా పెద్దాపురం తాలూకా ఆర్. డి. ఓ. గార్కి తెలియజేయగా వారు ప్రతిఉపాధ్యాయునకు 2 కిలోలకు తగ్గకుండా పంచదార ఇచ్చునట్లు ఆర్డరు ఇచ్చియున్నారు. అందుకు వారికి సమితిశాఖ తరఫున కార్యదర్శి అభివందనలు తెలియజేస్తున్నారు.

# యు. టి. యఫ్. వివిధ శాఖల నిర్మాణం

ప. గో. జిల్లా: నూతన కౌన్సిల్ సమావేశం భీమవరంలో 26-6-77న శ్రీ కె. రాఘవరాజుగారి అధ్యక్షతన అత్యుత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది. మొదట ఇటీవల మరణించిన వివిధ ప్రముఖులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాప తీర్మానాలు ఆమోదించబడ్డాయి. పిదప అధ్యక్షులు సమస్యా పరిష్కారంలో యు. టి యఫ్. కృషి, జె. సి. టి. ఎ, ఫెప్టోల నిర్మాణం, వాటిల్లో యు. టి. ఎఫ్. చొరవ వివరించి నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరేరు. తరువాత జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఆర్. పోలిశెట్టి కృషి నివేదికను, ఆర్థిక నివేదికను సభకు సమర్పించారు. వివిధ సమితుల కార్యదర్శులు తమ తమ రిపోర్టులనిస్తూ చర్చల్లో పాల్గొన్నారు. చర్చానంతరం అవి ఆమోదింపబడ్డాయి. సమావేశానికి 60 మంది కౌన్సిల్ సభ్యులు 15మంది ప్రత్యేకాహ్వానితులు హాజరయ్యారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ పి. వి సుబ్బరాజుగార్లు హాజరై ఖమ్మంలో జరుగబోవు రాష్ట్రవిద్యా మహాసభలను జయప్రదం చేయాలనీ, విరివిగా విరాళాలు సేకరించి ఎక్కువమంది ప్రతినిధులు హాజరు కావాలనీ నిర్మాణం కట్టుదిట్టం చేసుకొని ముందుకు సాగండ'నీ వుద్బోధించారు. పిదప జిల్లాలో 5000/- విరాళాలు సేకరించాలని సమితివారి కోటాలు తీసుకొన్నారు.

తరువాత 'ప్రాథమిక పాఠశాలలకు పనిగంటలు 5గంటలుగా ఉత్తర్వులివ్వాలనీ, సి. డి పూర్తిగా చెల్లించాలనీ వివిధ తీర్మానాలు ఆమోదింపబడినయ్.

